# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 11, జూలై 2025    16 పేజీలు




## జై తెలంగాణ అనని సీఎం మనకు అవసరమా..?

**జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత**

16 లో..

# క్రమంగా పెరుగుతున్న.. గోదావరి





**నేడు 12 గంటల సమయంలోపు మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవాహం**

**గురువారం 27 అడుగుల వద్దకు చేరిన నీటి మట్టం**

**అప్రమత్తం అవుతున్న అధికార యంత్రాంగం**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండడంతో వరద నీరంతా దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. కాళేశ్వరం వద్ద 6లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేయగా ఆ వరద తాకిడి గురువారం సాయంత్రం నుంచి భద్రాచలం వద్దకు చేరుతుంది. అదేవిధంగా ప్రాణహిత నది నుంచి ఔట్‌ఫ్లో పెరుగుతూ 7 లక్షల క్యూసెక్కులకు చేరుకోగా, సమ్మక్క బ్యారేజీ నుంచి ఇంద్రావతితో సహా 8 లక్షల క్యూసెక్కుల వరకు విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా పూర్తి స్థాయిలో ఈ వరద తాకిడి శుక్రవారం మధ్యాహ్నం వరకు ఉంటుందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనాకు వచ్చారు.

భద్రాచలం వద్ద నుంచి దిగువ ప్రాంతానికి ఈ వరద నీరు మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ప్రవహిస్తుందని, అదే తాకిడి గోదావరి ఉప నది అయిన శబరి వద్ద కూడా పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నెమ్మదిగా ఉంటుందని, కాగా సుమారు 37 అడుగుల నుంచి 38 అడుగుల ఎత్తులో ఈ ప్రవాహం సాగుతుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. కేవలం ఈ వరద నీరు మాత్రమే ఇన్ ఫ్లో అవుతుంటే గోదావరి

2వ పేజీలో...

## డొంకదారిలో రూ.లక్షలు..
# వసూళ్లు..!

**అక్రమాలకు పాల్పడుతున్న నాయకుడు ఎవరు.?**



**మరుగున పడుతున్న డొంకదారి సమస్య**

**యాక్షన్ తీసుకోవడంలో ఎందుకు జాప్యం**

**అధికారుల నిరక్ష్యం**

**రైతుల ఆవేదన**

కొత్తగూడెం, ప్రభాతవార్త:

"తమ సమస్యను పరిష్కరించండి సారూ... అంటూ రైతులు వేడు కుంటే... అప్పుడు కదిలారు సంబం ధిత అధికారులు... మెం పొలాలకు వెళ్లే డొంక దారి కబ్జాకు గురైంది... మేము పొలాలకు ఎలా వెళ్ళాలి... మాకు న్యాయం చేయండి సారూ... అంటు రైతులు మొరపెట్టుకుంటే... వచ్చి సర్వే చేసిన వారు.. ఆ నివేదికను అధికారులకు ఇస్తామని చెప్పారు... కానీ ఆ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు... అసలు సర్వేకి వచ్చిన వారు.. కచ్చితంగా నివేదికను అధికారులకు ఇచ్చారా.. లేదా... ఇచ్చామని చెప్తున్నారు... ఇస్తే ఉన్నతాధికారులు... ఎదో ఒక యాక్షన్ తీసుకునే వారు కదా...

2 లో..





## బనిగండ్లపాడు పిహెచ్‌సి భవనానికి.. లీకులు

**మూన్నాళ్ళ ముచ్చటగా మారిన అభివృద్ధి పనులు**

**కోట్లతో చేసిన పనులు చిన్నవానకే కురుస్తున్న వైనం**

**రాజకీయం మాటున విమర్శల పాలవుతున్న కొంతమంది నాయకుల పనితీరు**

ఎర్రుపాలెం, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులతో పనులకు శ్రీకారం చుడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు మచ్చ తీసుకొచ్చేలా రాజకీయం మాటున కొంతమంది నాయకులు చేస్తున్న పనులు విమర్శలకు తావిస్తున్నాయి. మధిర నియోజకవర్గ పరిధిలోని

2 లో..

## సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం



**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి**

**బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం**

**సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్**

16వ పేజీలో...

# క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి

(మొదటి పేజీ తరువాయి..)



ప్రవాహం సాధారణ స్థాయిలోనే ఉంటుందని, మరలా ఎగువ నుంచి కొత్త నీరు వస్తే మాత్రం మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువ(43 అడుగుల ఎత్తు)లో గోదావరి నీటిమట్టం చేరుకుంటుందని అధికారులు అంచనాకు వస్తున్నారు.

ఇదిలా ఉండగా... బుధవారం ఉదయం 6 గంటలకు 22.40 అడుగుల వద్దకు చేరిన గోదావరి నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 23.30 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 24.10 అడుగులకు చేరుకోగా సాయంత్రం 6 గంటల సమయానికి 25.8 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా రాత్రి 8 గంటల సమయానికి 26.7 అడుగుల ఎత్తులో గోదావరి నీటి ప్రవాహం సాగుతుంది. దీంతో అధికార యంత్రాంగం ముందునుంచే గోదావరి నది సవాళ్ళను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తమవుతున్నారు.గతంలో గోదావరి నీటి ప్రవాహానికి కరకట్ట వెడల్పు కొంచెం తగ్గిందనే అంచనాకు వచ్చారు. దీంతో మరలా గోదావరి వరద ప్రవాహానికి కరకట్ట వద్ద గండ్లు వంటివి పడకుండా 21వేల ఇసుక మూటలను సిద్ధం చేశారు. స్లూయిస్‌లు లీకేజీ అవ్వకుండా ముందు నుంచి మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులు నిర్వహిస్తున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. అకస్మికంగా గోదావరి వరద పెరిగితే నది పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ప్రణాళికలను సైతం సిద్ధం చేశారు.

# బనిగండ్లపాడు పీహెచ్‌సి భవనానికి లీకులు

(మొదటి పేజీ తరువాయి..)



ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ఆరు నెలల క్రితం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోగులకు స్వస్థత పలకడమే కానీ తన ఉనికికే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి. రూ. 1.56 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిధులతో చేపట్టిన ఈ భవన నిర్మాణం కాంట్రాక్టర్ తప్పిదాలతో ఇటీవల కురిసిన చిన్నపాటి జల్లుల వర్షానికి లీకులమయమై విద్యుత్ ఉపకరణాలన్నీ కాలిపోవడం జరిగింది. నిత్యం ఆసుపత్రికి వచ్చే వైద్యులు సిబ్బంది తోపాటు రోగులకు ప్రత్యేకమైన సౌకర్యాలతో పూర్తిస్థాయి వైద్య ఆరోగ్య సేవలను అందించేందుకు గాను గతంలో ఈ ప్రాంతానికి చెంది ఉమ్మడి రాష్ట్రానికి తొలి మంత్రిగా పనిచేసిన శీలం సిద్దారెడ్డి హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించి కొనసాగిన ఆసుపత్రి భవనాన్ని శిథిలావస్థకు చేరుకున్నదన్న కారణంతో నూతన భవనానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. అయితే ఈ పనులను చేపట్టిన స్థానికంగా ఉన్న గుత్తేదారు రాజకీయ పలుకుబడితో కనీసం 50 ఏళ్ల జీవితకాలం వరకు చెక్కుచెదరకుండా ఉండాల్సిన రీతిలో నిర్మాణం చేపట్టాల్సిన ఈ భవనాన్ని మూన్నాళ్ళ ముచ్చటగా విమర్శలపాలయ్యే విధంగా నిర్మాణం పూర్తి చేయడం గమనార్హం. చిన్నపాటి వర్షాలకి భవనం పై ఉన్న స్లాబ్ పై వర్షం నీరు అడుగులోతు నిలబడిపోవడంతో పాటు భవనంలోని ప్రతి ప్రాంతంలో లీకులు ఏర్పడడం ప్రత్యక్షంగా ఫ్యాన్లు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో నీరు దిగి అవి కాలిపోవడం జరిగినట్లు వైద్యులు పేర్కొన్న ప్రత్యక్ష పరిస్థితి. వీటితోపాటు మధిర శాసనసభ పరిధిలో ఉన్న ఈ మండలంలో కొంతమంది రాజకీయ నాయకులు పరోక్షంగా కాంట్రాక్టులు చేస్తూ అటు అధికారులను ఇటు రాజకీయ నాయకులను తమ పలుకుబడితో ప్రలోభాలకు గురిచేస్తూ ఇష్టారీతిన అభివృద్ధి పనుల పేరుతో మంజూరైన కోట్ల రూపాయల నిధుల తో చేపట్టాల్సి న చేపడుతున్న పనుల్లో నాణ్యతకు తిలోదకాలిస్తూ వ్యవహరిస్తున్న తీరు విమర్శల పాలవుతుంది. ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న అభి వృద్ధి పనులు పారదర్శకంగా నాణ్యతలతో చేపట్టే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి సంబం ధించి నిర్మాణ లోపాలపై క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పరిశీలన చేయించి తక్షణమే అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు. నియోజక వర్గంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశయాలకు లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్న గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డొంకదారిలో లక్షలు... వసూలు ...

(మొదటి పేజీ తరువాయి..)

ఎందుకు ఇన్ని రోజులు జాప్యం చేస్తున్నారు... అంటూ రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..." డొంకదారిలో ఖలక్షలు...ఖ వసూలు చేస్తున్న నాయకుడు... లక్ష్మీదేవిపల్లిలో ఇన్ని రోజులు చర్చకు వచ్చిన టాపిక్ ఇప్పుడు మరుగున పడుతోంది. ఎందుకంటే ఈ డొంకదారిని కబ్జా చేసి.. నిర్మాణాలు చేసిన వారి వద్ద నుంచి, డొంక దారిని ఆక్రమించుకొని తమ పొలంలో కలుపుకున్న వారి వద్ద నుంచి ఓ నాయకుడు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి... ఇప్పుడు చేసిన సర్వే ప్రకారం రోడ్డు వేస్తే మీ జాగా లో నుంచి భూమి పోతుందని, అందుకే మీరు మేము అడిగినంత ఇస్తే మీ జాగా ఎటు పోదని, మీ హద్దులు వదిలి మెం సర్వే చేస్తామని చెప్పి సదరు వ్యక్తులనుంచి డబ్బులు వాసులు చేస్తున్నట్లు ప్రజలు, రైతులు చెప్పుకుంటున్నారు. అసలు ఈ రకంగా డబ్బులు వసూలు చేస్తుంది ఎవరు...? అసలు అధికారులను తప్పుదోవ పట్టించేది ఎవరు.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ యార్డ్ పక్క నుంచి 60 అడుగుల రోడ్డు ఉంది. ఈ రోడ్డు చాతాకొండ గ్రామపంచాయతీ వరకు డొంక రోడ్డు ఉండాలి. కానీ ఈ రోడ్డు చాల వరకు కబ్జాకు గురైంది. ఈ రోడ్డును కాపాడాలని సదరు నాయకుడు చూస్తున్నాడని ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు..

### డొంకదారి సమస్య ఏమైంది..

పేదవాడు జాగా లేక నాలుగు కర్రలతో పూరి గుడిసెలు ఏర్పాటు చేసుకుంటే వెంటనే ఆగమేఘాల మీద వచ్చి వారిని అడ్డుకొని నానా హంగామా చేసి పేదోడి గుడిసెను అధికారులు కూలగొడుతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉంటాం అయితే ఇక్కడ గుడిసె కాదు ఏకంగా కోట్లు విలువ చేసే డొంకదారిని ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మిస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పేదవాడు గుడి ని ఏర్పాటు చేసుకుంటే కూలగొట్టే అధికారులకు డబ్బున్నోడు అంతస్తులు మేడమిద్దెలు కడుతుంటే ఎందుకు కూలగొట్టడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులంతా తెలిసి కూడా మౌనం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేలు కాదు లక్షలు కాదు కోట్లు విలువచేసే సుమారు ఎకరం భూమి వరకు ఆక్రమణకు గురైన కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు... ప్రభుత్వ డొంకను సైతం అమ్మిన ఘనులు ఎవరు..? భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా రూముల నిర్మాణాలు చేసి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్న మనులు ఎవరిని ప్రభుత్వం వదలకుండా అమ్మి సొమ్ము చేసుకున్న వారు ఎవరిని ప్రజలు నిలదీస్తున్నారు అయితే పంచాయతీ కార్యదర్శులు సైతం ఇంటి నిర్మాణం కోసం ఇంటి నెంబర్లు కావాలని వచ్చే వారి వద్ద బాగానే డిమాండ్ వేసి అనధికారికంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అసలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే ఆ భూమి ప్రభుత్వ భూమి నా ప్రైవేట్ భూమి నా లేదా వారికి చెందినది కొనుగోలు చేసిన భూమా అని ఆరా తీసిన తర్వాత ఇంటి నంబర్లు కేటాయించాల్సి ఉంది కానీ సదరు పంచాయతీ కార్యదర్శులు సంతకానికోకటు చొప్పున వసూలు చేసి మరి ఇంటి నంబర్లు కేటాయించినట్లు ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

### యాక్షన్ తీసుకోవడంలో ఎందుకు జాప్యం..

ప్రభుత్వ స్థలమైన ప్రైవేట్ స్థలమైనా గుడిసె లేదా పాక ఏర్పాటు వేసుకొని ఉండామని అనుకునే పేదోడి పట్ల ప్రభుత్వ అధికారులు మరికర్కశంగా ప్రవర్తిస్తున్నాడు పేదోడు గుడిసె ఏర్పాటు చేసుకున్నాడు. అని తెలిసిన వెంటనే ఆగమేఘాల మీద పరుగెత్తుకుని వచ్చే అధికారులు వారిని ముక్కతిప్పలు పెట్టి ఆ గుడిసెలను గూర్చి వాళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారు అయితే అదే ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని బహులా అంతస్తులు నిర్మిస్తున్న కానీ ఈ ప్రభుత్వ అధికారులు కనిపించడం లేదా అంటూ నిరుపేదలు నిలదీస్తున్నారు తాము ఉండడానికి కొంచెం జాగా ఇస్తే చాలు అనుకొని పాక ఏర్పాటు చేసుకునే నిరుపేదల నుండి భూమిని లాక్కునే అధికారులు కోట్లు విలువ చేసే భూములను దర్జాగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నా కానీ ఎందుకు నోరు మెదపడం. లేదంటూ ప్రశ్నిస్తున్నారు డబ్బులు ఉన్నోడికి ఒక న్యాయం నిరుపేద వాడికి ఇంకో న్యాయమా అంటూ అధికారుల తీరుని ఎండగడుతున్నారు పేదవాడు తమకు ముడుపులు మూట చెప్పలేదని వాడి ఇంటిని కూల్చివేసి తాము అడిగినంత డబ్బులు ఇచ్చే వాడికి అధికారులు కొమ్ముకాస్తున్నారు. తీవ్రంగా దుయ్యబడుతున్నారు. విచ్చలవిడిగా బహుళ అంతస్తులు... లక్ష్మీదేవి పల్లి మండలం సంజయ్ నగర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ డొంకదారిని ఆక్రమించుకొని విచ్చలవిడిగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. లక్ష్మీదేవిపల్లిలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ నుండి సింగరేణి పంప్ హౌస్ వరకు ఉన్న డొంకదారి పూర్తిగా కబ్జాకు గురైంది. సింగరేణి పంప్ హౌస్ నుండి కిలోమీటర్ పొడవున ఆక్రమంగా ప్రభుత్వ డొంకలో గదులు నిర్మించుకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్న అక్రమార్కులు ఎవరంటూ ప్రజలు నిలదీస్తున్నారు అయితే ఇది ప్రభుత్వ భూమి అని తెలిసినా కూడా అధికారులు కూడా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని వారి వద్ద నుండి భారీగానే ముడుపులు తీసుకొని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేసుకునేలా వారే ప్రోత్సహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యం.. రైతుల ఆవేదన..

"ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా చాతకొండ మరియు లక్ష్మీదేవి పల్లి రెవిన్యూ గ్రామాల పరిధిలో ప్రభుత్వ దారి కలదు కావున జట్టి దారి పక్కన. గల రైతులు ఎవ్వరూ కూడా అట్టిదారి పైన వ్యవసాయం చేయరాదు. అలా చేసినచో చట్టప్రకారము వారిపై చర్యలు తీసుకొనబడును కావున గమనించగలరు ఇట్లు లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్... అంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి అధికారులు ఊరుకున్నారు. ఇదంతా షరా మామూలే అంటూ ఆక్రమణదారులు ప్రభుత్వ డొంకదారిని దర్జాగా ఆక్రమించుకొని. బహుళ అంతస్తులు నిర్మించుకుంటున్నారు ఆయన ఇక్కడ వచ్చిన చిక్కల్లా రైతులు డొంగ దారిలో ఎలాంటి వ్యవసాయం చేయకూడదని పెట్టారు కానీ డొంకదారిని ఆక్రమించుకొని ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు కదా అని పలువురు మరీ ఎక్కువగా ఆక్రములు చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం వెనక అంతర్యమేంటని పలువురు నిలదీస్తున్నారు అధికారులు సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారే కాని మరలా అటు దిక్కు తన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు సైతం వాటాలు..? కోట్లు విలువచేసే ప్రభుత్వ డొంకదారి ఆక్రమణకు గురై బహులా అంతస్తులు నిర్మిస్తున్నా కానీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక సదరు అధికారులకు సైతం వాటాలు ఉన్నాయంటూ స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. తమకు వాటాలు ఉండడం వల్లనే అక్రమణలు చేసుకున్న వారి దగ్గర నుంచి భారీగానే ముడుపులు రావడం వల్లనే అధికారులు నోరు మెదపడం లేదంటూ పలువురు చర్చించుకుంటున్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైతే వెంటనే వెళ్లి సర్వేలు చేసి హద్దులు కేటాయించి ఫెన్సింగ్ తో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే అధికారులు విషయంలో ఎందుకు నిశ్శబ్దం వహిస్తున్నారు అంటూ రైతులు నిలదీస్తున్నారు అయితే ఈ డొంక దారి ఆక్రమణలో అధికారుల వాటా ఉండడం వల్లనే వారు కూడా నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు చెప్పుకుంటున్నారు. ఎన్నో ఏళ్లగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా అయిన ప్రభుత్వ డొంక సమస్యకు మోక్షం లభిస్తుందా అంటూ స్థానిక రైతులు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు భూభారతిలో దరఖాస్తు చేసుకున్న వారి భూములను మరల సర్వే చేసి హద్దులు కేటాయించి పరిష్కారం చూపెట్టడం జరుగుతుందని స్వయానా జిల్లా కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. అయితే రైతుల పొలాలకు వెళ్లిన ఏర్పాటు చేసిన ప్రభుత్వ డొంకదారిని కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపణలు చేస్తూ ఈ డొంగ దారికి సంబంధించి సర్వే చేయాలని అధికారులకు విన్నవించారు అయితే గతంలో అధికారులు వచ్చి సర్వే చేసిన డొంగదారి మొత్తం ఆక్రమణ నిర్ధారించారు. ఏది ఏమైనా తమా పొలాలకు దారి సమస్య పరిష్కారం అవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సాయిబాబాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి



**ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన ములకలపల్లి శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పూజలు నిర్వహించారు. తాటి వెంకటేశ్వర్లుకు ఆలయకమిటీ నిర్వాహకులు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ బాధ్యులు బిక్కుమళ్ల వేణుగోపాల్, పద్దం బుజ్జి, ఓబిలిశెట్టి ప్రభాకర్, వేముల నాగేశ్వరరావు, తోకల వాసురావు, నాగేశ్వరరావు, చవ్వా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల, కళాశాలల ఎదుట బెల్టుషాపులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలి

## - పోలీసుస్టేషన్లో ఏఐవైఎఫ్ నాయకుల వినతి




**ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ఎదుట బెల్టుషాపులు నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుమల సాయికిరణ్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల, పాఠశాలల ఎదుట కిరాణాషాపుల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ దుకాణాల వల్ల విద్యార్థులు పెడదోవ పడుతున్నారని, మద్యం, గంజాయి మత్తుపదార్థాలకు లోనై వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, దీంతో వారు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకుని బెల్టుషాపులు నియంత్రించాలని ఆ వినతిలో పేర్కొన్నారు. చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాండ్ర సమ్మయ్య, రంజిత్లు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కేంద్రం నిర్లక్షం వహిస్తోంది...

## - అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఉమర్



**ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల పట్ల నిర్లక్ష్యధోరణితో ఉందని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.ఉమర్, డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణలు ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని చాపరాలపల్లి పంచాయతీ గుట్టగూడెంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు మద్దతు ధర లేక, కల్తీ విత్తనాలు, ఎరువులు, సబ్సిడీ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అరికట్టాలని, ఆదివాసీ రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు సొసైటీల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకులో ఉన్న రుణాలను మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రైతులను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉందని, దేశవ్యాప్తంగా జీఎస్టీల పేరుతో రైతులు, పేదప్రజలపై, వ్యాపారవర్గంపై అదనపు భారాలు మోపుతుందని, వెంటనే ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతుకూలీ సంఘం నాయకులు ఆదినారాయణ, వంకా సురేష్, వెంకటేశ్వర్లు, మధు, రమేష్, బాస్కర్, పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలి...



**లక్ష్మీదేవిపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**

వైన్స్ షాపులలో దొరకని మద్యం బెల్ట్ షాపులలో లభ్యం అవుతోందని, ఏజెన్సీ ప్రాంతంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గిరిజనేతరులతో కుమ్మక్కై కొంతమంది ఆర్థిక స్థోమత లేని గిరిజన అభ్యర్థులను బినామీగా చేసుకుని 20232025 వైన్స్ షాపుల టెండర్లు నిర్వహిస్తున్నారని వైన్స్ షాపులలో దొరకని మందు బెల్టు షాపులలో అధిక లాభంతో విక్రయిస్తున్నా, నకిలీ మద్యం పారుతున్నా, సిండికేట్ దళాలకు సహకరిస్తున్న జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నంగరాభేరిలంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్. ఎల్ఎహ్ పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య.నాయక్. లంబాడి సీనియర్ నాయకులు గోబ్రియ నాయక్. హరియా నాయక్ ఎల్‌హెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి కుశ నాయక్. జానకి రామ్ నాయక్. నీల వర్ణ నాయక్. వృద్ధి నాయక్ లతో కలిసి మాట్లాడుతూ... రాత్రి ఏ సమయంలో నైనా హైవేల ప్రక్కన్న అనుమతులు లేనప్పటికీ డాబాల మాటున బెల్ట్ షాపులను నిర్వహిస్తూ మద్యానికి బానిసలైన యువకులు మద్యం మత్తులో అనేక గొడవలు, హత్యలు, యాక్సిడెంట్ లు మొదలైనవి జరగడానికి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కారణం అని ఆరోపించారు.

# ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి

## - నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు

## - డిఎం అండ్ హెచ్ఓ కళావతి బాయ్

**కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**

నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు వైద్యం చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని డిఎం అండ్ హెచ్ ఓ బి. కళావతి భాయ్ హెచ్చరిం చారు. కామేపల్లి పీహెచ్సీ డాక్టర్ శిరీష, వైద్య సిబ్బందితో కలిసి కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, జాస్తిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపి వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలు, మెడికల్ షాపులను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఆర్ఎంపీ లు ఫస్ట్ ఎయిడ్ వైద్య మాత్రమే చేయా లని, బెడ్స్ ఉపయోగించరాద ని, స్టరైడ్ ఇంజక్షన్స్ ఇవ్వరాద ని, మెడికల్ షాపులలో సర్టిఫికెట్ హోల్డర్స్ మాత్రమే ఉండాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవరైనా వైద్య సేవలు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంద రూ స్థానిక మండల ఆరోగ్య కేంద్రంతో పాటు



గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్ల లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట డి ఐ ఓ చందు నాయక్, కామేపల్లి మండల వైద్యాధికారి శిరీష, సి హెచ్ ఓ కే.సుధారాణి, హెచ్ఈఓ కే. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామ హేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండలం తాటిబుచ్చన్నగూడెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన గద్దల రాధాకృష్ణ(30) జులూరుపాడు నుండి అన్నపురెడ్డిపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వాహనం అదుపుతప్పి. రోడ్డుపై పడి ఎదురుగా వస్తున్నా చంద్రుగొండ కు చెందిన టాటా మ్యాజిక్ వాహనంకు ఢీకొని మృతి చెందాడని, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించామని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మృతుడికి భార్య దయామణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఆటోను ఐసర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో మహిళ కాలు తెగిపోయింది

## - తక్షణమే స్పందించి పోలీస్ వాహనంలో హుటా హుటిన ఆసుపత్రికి తరలించిన ఎస్సై చంద్రశేఖర్

**అన్నపురెడ్డిపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):**



రోడ్డు ప్రమాదంలో మహిళ కాలు తెగిపోయిన సంఘటన పలువురి మనస్సు ను కలిచివేసింది. అన్నపురెడ్డిపల్లి కి చెందిన వ్యవసాయ మహిళా కూలీలు. గ్రామ సమీపంలోని చింతల బంధం అను వ్యవసాయ ప్రాంతంలో వరినాట్లు వేసి. ఆటోలో ఇళ్లకు వెళ్తున్న క్రమంలో ఆటోకు ఎదురుగా అతివేగంతో వచ్చిన ఐసర్ లారీ ఢీ కొట్టిందని. ప్రమాదంలో వ్యవసాయ కూలీ గుండు మాధవి (28)కాలు రెప్పపాటులో తెగి పడిపోయిందని. ఆటో ను ఢీకొట్టిన ఐసర్ లారీ ఆపకుండా డ్రైవర్ పరారయ్యాడని. తోటి కూలీలు తెలియజేసి. రక్తపు మడుగులో విలవిలాడుతున్న మాధవిని చూసి కంటతడి పెట్టారు. సంఘటన స్థలానికి ఎస్సై చంద్రశేఖర్ చేరుకొని. సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో మానవత్వంతో చలించిపోయి. ఆలస్యం వహించకుండా పోలీస్ శాఖ వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానకు హుటాహుటిన తరలించారు. ఘోర రోడ్డు ప్రమాద సంఘటనను చూసిన పలువురు హృదయవిదారకులైయ్యారు.

# రేగాను పరామర్శించిన నాయకులు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 10 ప్రభాతావార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లిగారైన రేగా నర్సమ్మ అనారోగ్యం తో బుధవారం మరణించారు. వారి స్వగృహమైన కరకగూడెం గ్రామానికి మండల బిఆర్ఎస్ నాయకులూ వెళ్లి రేగా కాంతారావు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి , కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వేల్పుల దామోదర్ యాదవ్, బట్టు కనకరాజు, ఇక్బాల్ ఉన్నారు.

# గిరిజనుల ఆరోగ్యంపై వైద్యాధికారులు దృష్టి సారించాలి

**-విస్తృతంగా ఇంటింటి సర్వే చేసి చికిత్సలు అందించాలి**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : వర్షాలు కురుస్తున్నందున మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులు అనారోగ్యానికి గురికాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత మెడికల్ మెడికల్ ఆఫీసర్లు మరియు సబ్ యూనిట్ అధికారులపై ఉందని అందుకు మెడికల్ సబ్ యూనిట్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వైద్య చికిత్సలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్లో ఆదివాసి మారుమూల మండలాల సబ్ యూనిట్ ఆఫీసర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని 113 హైరిస్ కు గ్రామాలలో గిరిజనులను శానిటేషన్ వరంగా ప్రత్యేక జాగ్రత్తలు వహించేలా సంబంధిత ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో కోఆర్డినేషన్ చేసుకొని అవగాహన కల్పించాలని, ఏ గ్రామాల నుండి అయితే డెంగు, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత వ్యాధిగ్రస్తులను పి హెచ్ సి లకు తరలించి వైద్య పరీక్షలు చేసి సరిపడా మందులు అందజేయాలని, వెంటనే గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామములోని ప్రజలందరికీ వ్యాధి నిర్ధారణ టెస్టులు చేయాలని అన్నారు. గ్రామాలలో డ్రైనేజీలలో ఇంటి ముందు మురికి నీరు చేరకుండా జాగ్రత్తలు వహించేలా చూడాలని, పంచాయతీ సిబ్బంది సహకారం తీసుకోవాలని సిబ్బంది ఎవరైనా అశ్రద్ధ వహిస్తే వెంటనే తనకు తెలియజేయాలని అన్నారు. మీ పరిధిలోని గ్రామాలలో గుత్తి కోయలు నివసిస్తే వారికి కూడా వైద్య సేవలు అందించాలని, గోదావరి వరదలు క్రమేపి పెరుగుతున్నందున వరద ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే వరదలకి రోడ్లు కోతకు గురయ్యే గ్రామాలు, వంతెనలు బ్లాక్ అయ్యే గ్రామాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను మరియు డెలివరీ అయిన మహిళలను వెంటనే అక్కడి నుంచి పీహెచ్సీలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలం సీజన్లలో తప్పనిసరిగా వైద్య సిబ్బంది అందరూ స్థానికత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో విజయలక్ష్మి, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, మలేరియా అధికారిని స్పందన వివిధ మండలాల మెడికల్ సబ్ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## యాచకులకు, నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త : భద్రాచలం టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉద్యోగుల సహకారంతో గురు పూర్ణిమ పురస్కరించుకొని స్థానిక డిగ్రీ కాలేజ్, పాత మార్కెట్ సెంటర్లో నిరుపేదలకు మరియు యాచకులకు ఉచితంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల నుంచి ఇదే రోజు అన్న పంపిణీ కార్యక్రమం ఉద్యోగుల పక్షాన భద్రాచలం నందు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సహకరించిన తోటి ఉద్యోగులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తదనానంతరం అన్న ప్రసాదం స్వీకరించిన నిరుపేదలు ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, విజయ కుమారి తో పాటుగా రాము, ప్రమోద్ బ్రహ్మారావు తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 14న నేషనల్ ఫ్రెండ్షిప్ మేళా



బూర్గంపహాడ్, జూలై 11, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆర్ ఐటిఐ భద్రాచలం, కృష్ణ సాగర్ లో ఈనెల 14వ తేదీన ప్రధానమంత్రి నేషనల్ ఫ్రెండ్షిప్ మేళ నిర్వహించడం జరుగుతుందని ఆర్ ఐ టి ఐ భద్రాచలం కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్, ధర్మచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్, టికిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మరియు పిమకిమ్ ఇండియన్ లిమిటెడ్ లక్ష్మీపురం కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నందున, ఐటిఐ పాసైన అభ్యర్థులు ఈనెల 14న జరిగే అప్రెంటిషిప్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మూడు కంపెనీలు కలిపి పిట్టర్లో 18, ఎలక్ట్రానిక్ మెకానిక్ 12, వెల్డర్ 51 బాలురు బాలికలకు, రిఫ్రిజిరేటర్ మరియు ఏసీ మెకానిక్ 1, కోప ఆరు మహిళలకు, ఎలక్ట్రీషియన్ నాలుగు, సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ప్రతినెల 10500 చొప్పున స్కాలర్షిప్ అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.అప్రెంటిషిపిన్ఇండియా.ఓఆర్జీ.ఇన్ వెబ్సైట్ నందు వారి పేరు నమోదు చేసుకొని విద్యార్హత పత్రాలు ఒక బయోడేటా ఫామ్ జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని ఆయన కోరారు.

# ఆశ్రమ పాఠశాలలో హెల్త్క్యాంపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పీహెచ్సీ పరిధిలో గల గౌరారం గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. జ్వరం ఉన్న నలుగురు పిల్లలకు రక్త పూతలు తీయడం, జలుబు, దగ్గు, దురదలు ఉన్న పిల్లలకు ఉచిత మందులు పంపిణీ చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి డాక్టర్ రేణుక రెడ్డి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పిల్లలకు చెప్పడం జరిగింది. తర్వాత గౌరారం గ్రామంలో టి బి క్యాంప్ కూడా నిర్వహించడం, దగ్గుతున్న వారి దగ్గర నుండి పదిమందికి టి.బి స్పూటం క్యాంపుల్స్ కలెక్ట్ చేశారు. ఇంటింటి సర్వే చేయడం యాంటీ లార్వాలు ఆపరేషన్ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పూనెం లక్ష్మీపతి, వార్డెన్ పిహెచ్ఎన్ వెంకట నరసమ్మ హెచ్ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్హెచ్పి శిరీష, ఆశాలు పాల్గొన్నారు.



## గురువులను సన్మానించిన బీజేపీ నాయకులు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు గురుపూజోత్సవం సందర్భంగా గురువారం భద్రాచలం పట్టణంలో గర్ల్స్ హై స్కూల్ ,శిశు మందిర్,సిద్ధార్థ హై స్కూల్స్ నందు పలువురు గురువులను శాలువాతో సత్కరించడంతో పాటు సాధువులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్రావు, బోడ సత్యనారాయణ, ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకటసుబ్బయ్య, ఓబిసి మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కరకట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండలంలోని ముంపు ప్రభావిత గ్రామమైన దుమ్ముగూడెంలోని కరకట్ట ప్రదేశాన్ని ఇరిగేషన్ అధికారులు గురువారం సందర్శించారు. దీనిలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఈఈ సయ్యద్ హమీద్ జానీ గోదావరి నది వరద తీవ్రత అంశాలను స్థానిక ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉగ్ర గోదావరి ఏ సంవత్సరాలలో ఏ ఏ స్థాయిలలో ముంపుకు గురిచేసిందన్న విషయాలపై ఆరా తీశారు. కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తుల చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు వరద తీవ్రతను అంచనా వేస్తూ కరకట్ట ముంపు తీవ్రతకు పటిష్టమైన చర్యల ద్వారా రక్షణగా నిలిచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మధుసూదన్ రావు, ఏఈలు రాజ్ సుహాస్, హర్ష నాగ్, పిటి ఎండి మస్తాన్ వలి బేగ్, వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు గురు పౌర్ణమి సందర్భంగా దుమ్ముగూడెం మండలం హై స్కూల్ జడ్పీ హై స్కూల్ నందు పలువురు గురువులను, శాస్త్రిను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమ మండల అధ్యక్షుడు కండ్రపు త్రినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొందుకు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాగితాల త్రినాథ్ రెడ్డి, బైరెడ్డి రవి, కోటేశ్వరి, ఏ.సత్యం బాబు, రమేష్, శ్రీనివాస్, ప్రసన్న, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 13న జరిగే బీసీ సమర శంఖారావం సభను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని స్థానిక కాంట్రాక్టర్స్ బిల్డింగ్ నందు బీసీ ఐక్య వేదిక భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు గారి అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 32 కుల సంఘాలు నాయకులు హాజరై మాట్లాడుతూ.. వారి వారి సంఘాలను బలపరుస్తామని బీసీ సంఘాలు అన్నీ ఒకటై ముందుకు వెళదామని, ఈ నెల 13వ తారీకున జరగబోయే సమర శంఖారావం సభను జయప్రదం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు తమ్ముళ్ల వెంకటేశ్వరరావు (టీవీ), అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, కార్యదర్శి బండారి నాగేశ్వరావు, ట్రెజరర్ కొప్పనాతి శాంతారావు, సహాయ కార్యదర్శి మేకల మల్లు యాదవ్ , తిరుకోళ్ళూరి పూర్ణయ్య(పూర్ణ ), పెండోట సత్యం, శ్రీరాముల త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం, కడియం రామాచారి, ఆలేటి నాగేశ్వర చారి, మల్లాడి వీరరాజు, మల్లాడి రాధాకృష్ణ, గుండోజు రాణి, పద్మ ప్రియ, జ్యోతి, సరిత, బండారి వెంకట్రావు, బత్తుల రామారావు , తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి పూజలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గురుపౌర్ణమి వర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో ఘనంగా గురుపౌర్ణమి పూజలను నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ఉదయం బాబా వారికి మేల్కొలుపు, కాగడ హారతి, 108 కలషాలతో అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, అష్టోత్తర పూజా కార్యక్రమాలు, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో అలాగే లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి ప్రాంగణంలో ఉన్న శిరిడి సాయిబాబా ఆలయ ఒలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా వేదవ్యాసుడు పుట్టినరోజు

కొత్తగూడెం టౌన్, జూలై 10 ప్రభాతావార్త :



భారతదేశ సనాతన ధర్మానికి ఆది పురుషుడు వేదాలు విపరీషిక్తులు ధర్మ మార్గాలు భాగవతం మహాభారతం అన్ని మొదలగు అన్ని మన జాతికి అందించినటువంటి మహానుభావుడు వేద వ్యాసుడు పుట్టినరోజును గురువారం ఘనంగా కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ కొత్తగూడెం సనాతన కమిటీ కొత్తగూడెం సిటిజన్ ఘనంగా పంచాంగం పంచాయతన రి శక్తిపీఠంలో జరుపుకోవడం జరిగింది. కొదమ సింహం పాండురంగ ఆచార్యులు ఆధ్వర్యంలో అక్కడే వేంచేసి ఉన్న శంకర్ భగవాన్ పాదులు ఇరువురికి ఘనంగా పూలమాలలు అర్పించి అందరూ భక్తిశ్రద్ధలతో స్వాములకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ రాజేశ్వరరావు, స్వామీజీ శ్రీధర్ కోటేశ్వరరావు, పవన్ కళ్యాణ్, సంతోష్, సతీష్, హీరామణి, శ్రీనివాసచార్యులు, జితేందర్ ప్రధాన అర్చకులు మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొదమ సింహం మాట్లాడుతూ... వేదవాసుల వారు విశ్వానికి వేద గురువు ఉపనిషత్తులు భాగవతం ఎన్నో గ్రంథాలు మనకు అందించినటువంటి మహానుభావుడు వారు రాసిన మనిషి ఏ విధంగా ఉండాలి ఏ విధంగా జీవనాన్ని గడుపుకోవాలి సనాతన ధర్మంలో వివరించినటువంటి మహానుభావుడు ఆ రోజుల్లోనే కౌరవులు నిమదిగించినటువంటి మహానుభావుడు వేదవ్యాసుడు అని అన్నారు.

# మాతృదేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ

**- ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్‌కి గురువు పాత్ర ఎంతో అవసరం**

**- గురువుని గౌరవించడం మనందరి బాధ్యత**

కొత్తగూడెం క్రైమ్, జూలై 10 ప్రభాతవార్త :






కొత్తగూడెం జిల్లా ఎస్పీరోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి బూడిదగడ్డ ఉన్నత పాఠశాలలో మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీ టీం , ఏ ఎహ్ టి యూ ఇన్స్పెక్టర్ రాము మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా మహిళలపై ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, ఫాలోయింగ్, కామెంటింగ్, రాంగ్ కాల్స్, రాంగ్ మెసేజెస్, వాట్సాప్, పేస్బుక్, ఇంస్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిదంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని మహిళకు, పిల్లలకి న్యాయం జరిగేలా చూస్తూ మరియు మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి,చైల్డ్ లేబర్స్, చైల్డ్ బెగ్గర్స్, మిస్సింగ్ చిల్డ్రన్, స్కూల్ డ్రాప్ ఔట్స్,1098 కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి, షీ టీమ్ ఎస్ ఐ రమాదేవి,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు హోంగార్డ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి...

కొత్తగూడెం టౌన్, జూలై 10 ప్రభాతావార్త :



పట్టణం లోని శ్రీ పాండురంగ భజన మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఉపాలయంలో గురువారం గురు పౌర్ణమి ఉత్సవాలు అతి వైభవపెతంగా జరిగినవి. ఉదయం 6 గంటల నుండి అర్చకులు శ్రీరంగం శ్రీ వెంకటరమణచార్యులు స్వామివారికి భక్తులచే అనేక ప్రకార రసాలు పంచామృతాల తోటి పావన అభిషేకం జరిపించడం జరిగినది. అనంతరం స్వామివారికి ప్రత్యేకమైన అలంకరణ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అనంతరం కీర్తి వెంకటరమణయ్య , శ్రీ రంగం వెంకటరమణాచార్యులు అర్చకులకు భక్తులు గురుపూజోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని శాలువా తోటి నూతన వస్త్రాలతోటి సత్కరించారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమం శ్రీ షిరిడి సాయి సమాజ్ భక్త బృందం కొత్తగూడెం వారు నిర్వహించారు.

# మెగా ఆయిల్ పామ్ డ్రైవ్

కొత్తగూడెం, జూలై 10 ప్రభాతవార్త:



మెగా ఆయిల్ పామ్ డ్రైవ్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నిర్వహించి ఆయిల్ పామ్ మొక్కలను నాటటం జరిగింది. అనంతరం ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, ప్రభుత్వ రాయితీలు మొదలైన అంశములు రైతులకు వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ కలెక్షన్ పాయింట్ కొరకు ఒక ఎకరం భుమిని మంజురుచెసి ప్రస్తుతం ఉన్న 1,500 ఎకరాల ఆయిల్ పామ్ సాగును 20,000 ఎకారలలో పెంచవలసినదిగా అధికారులను ఆదేశించినారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మంజూరు కొరకు కృషి చేస్తానని తెలియజేసినారు. 1. ఆయిల్ పామ్ తోటలు ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరము నుండి 35 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చును. 2. ఈ ఆయిల్ పామ్ పంటకు కోతులు మరియు దొంగలు బెడద ఉండదు. 3. వర్షాల వలన పంట నష్టం ఉండదు. 4. రైతుకు రూ.1,00,000/ నుండి రూ.1,50,000/ వరకు ఎకరానికి స్థిరమైన ఆదాయం వచ్చును. 5. ఆయిల్ పామ్ తోటలో 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో లాభం పొందవచ్చును. 6. 4 సంవత్సరాల వరకు పంట యాజమాన్యం, నిర్వహణ మరియు అంతర పంటల సాగు గాను ఎకరానికి రూ. 4200/ ల చొప్పున ప్రభుత్వం రాయితీ అందజేయబడును. 7. మొక్క జొన్న పంట ఆశించే కత్తెర పురుగు మరియు పత్తి పంట ఆశించే గులాబీ రంగు పురుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున మొక్క జొన్న మరియు పత్తి చేపట్టే అందరూ ఆయిల్ పామ్ సాగునకు మొగ్గుచూపుతున్నారు. 8. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ.17,000/ నుండి రూ.20,000/ వరకు ఉన్నది కావున నీటి వసతి గల ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ చేపట్టుటకు మొగ్గుచూపాలి. 9. నిర్వహణ, యాజమాన్యం, ఎరువులు, కూలీ ఖర్చులు చాలా తక్కువ. 10. ఒక ఎకరానికి 810 టన్నులు దిగుబడి వస్తుంది. ఈ కార్యక్రమలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీ జె. కిషోర్, అగ్రికల్చర్ సహాయ సంచలకులు తాతా రావు , ఉద్యన అధికరి సాయి క్రిష్ణ, ఆయిల్ ఫెడ్ డివిజినల్ ఆఫీసర్ రాధ కృష్ణా, ఆయిల్ పామ్ ఫీల్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ

రుద్రంపూర్, జూలై 10 ప్రభాతవార్త :

సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మహిళలకు తేనె టీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ తో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం వారు జీకేఓసి మరియు వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు (అనగా (కొత్తగూడెం (6,7,8,9 వార్డ్ లకు చెందిన నిర్వాసితులకు), (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి(చుంచుపల్లి మండలం), రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్ ప్రశాంతి నగర్) మహిళాలకు ఉచిత స్వయం ఉపాధిని కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణతో పాటుగా సంబంధిత పరికరాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన పై గ్రామాలలోని మహిళాలు తమ దరఖాస్తులను కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు తేదీ. 16.07.2025 లోపు అందజేయగలరని తెలిపారు.

# అందరికీ అందుబాటులోకి ఉర్దూఘర్ షాదిఖానాలు

**- ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం, జూలై 10 ప్రభాతవార్త:




కొత్తగూడెం ఉర్దూ ఘర్ షాదీ ఖానాల అభివృద్ధి పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని రాష్ట్ర మైనార్టీ నా య ం క ం ల ం ఉర్దూఘర్ అధ్యక్షుడు డాక్టర్ ఖురేషి పేర్కొన్నారు. గురువారం నయీమ్ ఖురేషి కార్యాలయం లో జరిగిన కార్య నిర్వాహక కమిటీ సమావేశంలో ఖురేషి మాట్లాడుతూ ఉర్దూ ఘర్ 2008 దోవ సంవత్సరంలో నిర్మించి ఇప్పటికీ సుమారు 17 సంవత్సరాలు అవుతోందని ఇప్పుడు దీనికి మరమ్మత్తుల అవసరమని కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని. తద్వారా మరమ్మతులు, అభివృద్ధి పనులు మరి కొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. ఉర్దూఘర్ పై నిర్మించిన పై అంతస్తు ఇప్పటి వారికి కాంట్రాక్టర్ మేనేజింగ్ కమిటీ వారికీ హ్యాండ్ఓవర్ చేయలేదని దీనికి సంబంధించి ఉర్దూఘర్ కన్వీనర్ కొత్తగూడెం తాసిల్దార్ పై అంతస్తు మేనేజంగ్ కమిటీ వారికీ హ్యాండోవర్ అప్పగించాలని వినతి పత్రాన్ని సమర్పించామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు కుల మతాలకు అతీతంగా శుభకార్యాలకు ఫంక్షన్ హాల్ వినియోగించుకోవాలని నిరుపేద కుటుంబాలకు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలకు కేవలం రూ.3 వేలు చెల్లించి వినియోగించుకోవాలని కోరారు. ఫ్యూన్ బస్తి షాదీఖానా కూడా వినియోగంలో ఉందని త్వరలో పూర్తి వినియోగంలోకి వస్తుందని శుభకార్యాలకు పెళ్లిళ్లకు ముస్లిం సోదరులకు మహిళా ఇస్లామిక్ ఇస్తమాలకు అవసరం ఉన్నవాళ్లు పూర్తి ఉచితంగా వినియోగించుకోవాలని నయీమ్ ఖురేషి కోరారు. దీంతోపాటు కొత్తగూడెం మొర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్ స్మశాన వాటిక కు సిసి రోడ్డుకు సంబంధించి రు.20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చోరువతో మంజూరు అయ్యాయని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి ఈ సందర్భంగా తెలుపుతూ మ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండీ జుబైర్, మహమ్మద్ షరీఫ్, జావేద్ సాటే, జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి , లీదీ.గౌస్ , బాబ్జాని ఖాన్, లీదీ. జమాల్, పాల్గొన్నారు.

# పాత పాల్వంచ శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకల పూజలు

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :**



గురు పౌర్ణమి సందర్భంగా పాత పాల్వంచ గడియకట్ట లోని శ్రీ షిరిడి సాయిబాబా భజన మందిరంలో గురుపూజ మహోత్సవం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చిలుకూరి దినకర్ శాస్త్రి, దానోజు సతీష్ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు దేవాలయాల అర్చకులకు, ఐదుగురు ఉపాధ్యాయులకు, దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూజలకు వచ్చిన వెయ్యి మంది భక్తులకు మహిళలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, గంధ మల్ల రాజయ్య, బోర్వెల్ వెంకటేశ్వరరావు, పాశం నాసరయ్య, పుప్పాల వెంకటేశ్వర్లు, బొందుల శేషగిరిరావు, కట్ట శ్రీనివాసరావు, ముదిగొండ శ్రీనివాసరావు, పాశం గోపాలరావు, కట్టా నరసింహారావు, సిహెచ్ జనార్ధన్ రెడ్డి, గూడపాటి నాగేశ్వరరావు, ప్రభాకర్, బొడ్డు రమేష్, కట్టు శ్రీనివాసరావు, మల్లెల నాగేంద్రరావు, పేరసాని కేశవ్, వంగా రమేష్, సుధాకర్, హరికృష్ణ, కోసూరి కిరణ్, మసనం శరత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కందుకూరి రాము ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, జగన్నాథం అజిత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలి...

**లక్ష్మీదేవిపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**



మండలంలోని పాఠశాలలు, కళాశాలల ముందు బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత యువజన సమైక్య (తిన్రీ) పిలుపులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం లోని పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ ఉన్నటువంటి ప్రాంతాలలో సిగరెట్, గుట్కా,తంబక్, పాన్ పరాక్, షాపులు, బెల్ట్ షాపులు ఇష్టానుసారంగా నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లక్ష్మీదేవిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జర్పుల ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యులు జర్పుల హరికృష్ణ, హత్తిరాం, వందు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగికి ఆర్థిక సాయం..

**లక్ష్మీదేవిపల్లి, జూలై 10 ప్రభాతావార్త :**



గతవారం విధి నిర్వహణలో భాగంగా ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుండి లక్ష్మీదేవి పల్లి వస్తున్న నేపథ్యంలో ఏన్కూరు మండల సరిహద్దులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించిన ఎస్ ఎస్ ఎ కాంట్రాక్ట్ ఉద్యోగి బత్తుల రాజేష్ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఆర్థిక సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో లక్ష్మీదేవపల్లి మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య నేతృత్వంలో ఆయన మండలంలో అందించిన సేవలను కొనియాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీల సహకారంతో సమిష్టిగా 1,87,000. రూపాయలను మండల ఉపాధ్యాయుల నుండి విరాళంగా సేకరించి వారి కుటుంబానికి నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి.కృష్ణయ్య, హేమచంద్రపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, లక్ష్మీదేవపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు ఉపాధ్యాయులు బీరాములు, ఆనందరావు, రత్నాకర్, పద్మావతి, సీఆర్పీలు రమేష్, హతిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం

**ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండలం మంగపేట పీహెచ్సీ వైద్యులు కృష్ణదీపరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మూకమామిడిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మంది విద్యార్థులకు సాధారణ వ్యాధులకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, కళాశాలలో వంటగది, డైనింగ్హాల్, తరగతిగదుల్లో శానిటేషన్ చేయించాలని సూచించారు. ఈ శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీకృష్ణ, ఎంఎల్హెచ్పీ పూజా ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఆశాలు పాల్గొన్నారు.

# పాండురంగాపురం గ్రామంలో పోలంబాట కార్యక్రమం

**పాల్వంచ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :**





పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామంలో పోలంబట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీఈ (సేఫ్టీ ఆఫీసర్) పాల్గొని రైతులు, వినియోగదారులకు పలు విషయాలను వివరించారు: 1. ప్రమాదాల కారణాలు మరియు మోటార్లు, ఇళ్లలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, 2. వ్యక్తిగత భద్రత మరియు ఎర్తింగ్ యొక్క ప్రాముఖ్యత, 3. డీలీలీ (డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్) చర్యల ప్రాముఖ్యత, 4. కెపాసిటర్ బ్యాంకుల ప్రాముఖ్యత, 5. టోల్ ఫ్రీ నంబర్ 1912 మరియు దాని ఉపయోగాలు, 6. రైతుల నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా వ్యవసాయ పంపు సెట్ల యొక్క వాస్తవ మోటార్ లోడ్లను నియంత్రించడం, 7. గిబివిశిదిలి వినియోగదారుల సేవను మెరుగుపరచడానికి మరియు విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న వివిధ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రహీమిల్ హుస్సేన్ ,పాల్వంచ రూరల్ ఏఈ రవీందర్ , డిఈ టెక్నికల్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**



లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... దేశంలో గురువుల పాత్ర ఎంతగానో ఉందని గురువు లేనిదే ఏ రంగంలోనైనా పురోగతి ఉండదని గురువే సృష్టికి మూలాధారమని ఆయన అన్నారు అనంతరం ఉపాధ్యాయులకు, డాక్టర్లకు, యోగ గురువులను సత్కరించారు ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ పోలారపు. పద్మ , వైస్ ప్రిన్సిపల్ పూర్ణ చందర్ రావు , డాక్టర్ వెంకన్న, విద్యా ప్రవీణ, తి. వెంకటేశ్వర్లు, శి. సుస్మిత, బి. మధు, శి. సునీత, జు. అంజనీ దేవి, వి. అనిత, వెంకట రమణ, అరుణ, శ్రీలత, బాలు లక్ష్మీనారాయణ, జ్యోతి మరియు ప్రముఖ యోగ గురువులు గుమలాపురం. సత్యనారాయణ , పిల్లలమఱ్ఱి. వర ప్రసాద్ బిజెపి నాయకులు. నవీన్ కుమార్. శివాజీ. కవిత. ధనలక్ష్మి. వెంకన్న. అరుణ. కళావతి. రఘు. నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి...

**పాల్వంచ టౌన్, జూలై 10 ప్రభాతావార్త :**



గురుపౌర్ణమి సందర్భంగా పాల్వంచలో యోగామాస్టర్ హరినాధు, పట్టాభి రామారావు ,టీచర్ల సురేష్, బ్యాడ్మింటన్ కోచ్ డానియల్ మాస్టర్, క్రికెట్ కోచింగ్ రాజు మాస్టర్, యారో స్పోర్ట్స్ మాస్టర్ కళ్యాణి, కోలాటం మాస్టర్ లక్ష్మీ, కూచిపూడి నాట్యం తాటికొండ వరలక్ష్మి మాస్టర్, కరాటి మాస్టర్ పవన్ , విద్యావేత్త టీచర్లన భద్రాద్రి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. గురువు లేకుండా విద్య ఉండదు , విద్య లేకుంటే జీవితం కష్ట సాధ్యం , మన జీవన దారి ప్రతి అడుగులోవెలుగునిచ్చే గురువులకు వందనాలని, గురువుల యొక్క గొప్పతనం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల్చెరు శ్రీనివాస్ , జిల్లా మాజీ అధికార ప్రతినిధి జైన్ కుమార్ , పట్టణ ఉపాధ్యక్షురాలు కేతినేని సావిత్రి , పట్టణ ఉపాధ్యక్షుడు తాటికొండ కళ్యాణ్ , మరో ఉపాధ్యక్షుడు మత్తెబోయిన, పట్టణ కార్యదర్శి రామిశెట్టి రాజేశ్వరి , బీజేవైఎం జిల్లా నాయకులు బొమ్మనేని క్రాంతి , వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ లబ్ధిదారుల స్థలాలను పరిశీలించిన డిపిఓ

మధిర జూలై 10 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ధృవీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారుల స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలనను గురువారం జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత పరిశీలించారు. మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు 14 మంది కి వారికున్న స్థలాలను పరిశీలించారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు క్షేత్రస్థాయి లో ఉన్న స్థలాలు లబ్ధిదారుల వివరాలు పరిశీలించి నమోదు చేసుకున్నారు. లబ్ధిదారులు త్వరితగతి న నిర్మాణాలను ప్రారంభించి పూర్తి చేసుకోవాలని, తప్పనిసరిగా ఇందిరమ్మ



గృహాల నిబంధనలను అనుసరిస్తూ నిర్మాణాలు చేసుకోవాలని సూచనలు చేశారు. ఎంపీ ఓ టివిఎల్ యన్ శాస్త్రి, గ్రామ కార్యదర్శి బి.ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

## - శ్రీ దివ్య సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

మధిర జూలై 10 ప్రభాతవార్త :



గురు పౌర్ణమి వేడుకలను గురువారం నదిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీ దివ్య సాయి బాబా ఆలయంలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సేవ ట్రస్ట్ సభ్యులు పబ్బతి వెంకట్ కుటుంబం వారిచే పెద్ద ఎత్తున మహా అన్నదానాన్ని నిర్వహించారు. మధిర పట్టణంతోపాటు సమీప గ్రామాల్లో నుండి భారీ సంఖ్యలో భక్తులు



వేకువజామునుండే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ దివ్యసాయి మందిరంలో ఉ.5 గం.ల నుండి కాగడ హారతి, పంచామృతాలతో అభిషేకం నిర్వహించినారు. తదుపరి మహా అన్నదానాన్ని పసుర గ్రూప్స్ అధినేతలు పబ్బతి వెంకట రవికుమార్,కురువెళ్ళ కృష్ణ, రంగా హనుమంతరావు, శ్రీహరి, తదితర భక్తులు పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో గురు పౌర్ణమి:

మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ లో ఉన్న అభయ సాయిబాబా ఆలయంలో, మహాదేవపురం గ్రామంలో, వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

# ఎరువుల వాడకంలో రైతులు అవగాహన కలిగి ఉండాలి

ముదిగొండ ప్రభాతవార్త:

రైతులు పంటలకు ఎరువులు వాడే విషయంలో అవగాహన కలిగి ఉండాలని మధిర డివిజన్ ఏడిఏ విజయచంద్ర అన్నారు. ముదిగొండ మండలం రాఘవాపురంలో పత్తి పంట లను పరిశీలించారు.ఈ సందర్భంగా రైటులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ సరిత , ఏఈఓ మోనిక, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

## - 15,000 మందికి అన్నదానం

బోనకల్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను



గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి నామస్మరణంతో ఆలయం మారి మోగిపోయింది. ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 15 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చావా వెంకటేశ్వరరావు, మోహన్ రావు, పోటు వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి.!

## - మండల ప్రత్యేక అధికారి డి.పుల్లయ్య

తిరుమలాయపాలెం, జూలై 10(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని మండల ప్రత్యేక అధికారి డి.పుల్లయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న ఎస్టీ బీసీ బాలికల హాస్టల్ లను ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ లతో సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని విద్యార్థినీల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని ఎలాంటి చిన్న పొరపాట్లు



జరగకుండా జాగ్రత్త పడాలని హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని హాస్టల్లో అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా స్థాయి అధికారులు పరిశీలనకు వస్తారని ముందుగానే విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ప్రమోషన్, బదిలీలు వెంటనే చేపట్టాలి

బోనకల్, ప్రభాతవార్త):




ఉపాధ్యాయ ప్రమోషన్, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు ప్రభుత్వాన్ని కోరారు. పి ఆర్ టి యు బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ముష్టికుంట్ల, చిరునోముల, జానకిపురం, రావినూతల, గోవిందాపురం , ఆళ్ల పాడు, బోనకల్ తదితర పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సంఘ సభ్యత్వం ఇచ్చినట్లు అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, వెంకటేశ్వరరావులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మరింతగా పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపిఎస్ రద్దు, హెల్త్ కార్డుల మంజూరి పిఆర్సీ, పెండింగ్ డిఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కృషితో ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు 700 కోట్లు విడుదల అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రత్న కుమార్,కొమ్ము శ్రీనివాసరావు, రాష్ట్ర భాధ్యులు గుత్తా శ్రీనివాసరావు, మండల బాధ్యులు ఝాన్సీ,శారద కిరణ్మయి, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బోనకల్ మండల మహిళా సంఘం

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సందర్శించర్ . బోనకల్ ఆరోగ్య కేంద్రంలో 18 మంది ఉండవలసిన స్టాఫ్ 12 మంది ఉన్నారు. ఆరుఫోస్టులు ఖాళీగా ఉన్నా కాస్మోటిక్ చార్జీలు కొరకు గవర్నమెంట్ నుండి ఎలాంటి డబ్బులు రావడం లేదు. గోవిందాపురం (ఎల్) ఫస్ట్ ఏఎన్ఎం లేదు . అటెండర్లు ఇద్దరు ఉండాలి కానీ ఒక్కరే ఉన్నారు .ఉన్నవారికి కూడా జీతాలు లేవు స్వీపర్ చనిపోయినారు కానీ ఇంతవరకు కాళీ పోస్టుని భర్తీ చేయలేదు. మోటమర్రి సబ్ సెంటర్లో ఏఎన్ఎం, బ్రాహ్మణపల్లి, కలకోట సెంటర్లో స్టాపు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత లోపించింది. మండలం నుండి వస్తున్న పేషెంట్లకు టెస్టులు చేసి మరుసటి రోజు వైద్యం చేస్తామని డాక్టర్ స్రవంతి ని వివరణ కోరగా ప్రభుత్వం పరంగా హాస్పిటల్ కి అందవలసిన సదుపాయాలు కొరవడినాయని వివరణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత, ప్రజాసంఘాల బాధ్యులు బంధం వెంకటరాజ్యం, ఉమా, తెల్లాకుల రజిని, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యమా... నీ జాడెక్కడ

**-మండలం లో పడకేసిన పారిశుద్ధ్యం**

**-గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం మరచిన అధికారులు**

**-ఎక్కడి కక్కడ కుప్పతెప్పలుగా చెత్త కుప్పలు**

**-మురుగు వాసన కొడుతున్న డ్రైనేజీలు**

**-గ్రామాలలో పెరుగుతున్న డెంగ్యూ జ్వరాలు**

**-గ్రామపంచాయతీలలో పైసలు లేక పనులు చేయించక పోవడమే కారణమా? లేదా అధికారుల నిర్లక్ష్యమా ?**

**-కలెక్టర్ గారు కాస్త మా ఆదివాసి మండలం వైపు పట్టించుకోండి**



**ఆళ్లపల్లి జులై 09 ప్రభాతవార్త:** మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది ప్రత్యేక అధికారుల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధం గాడి తప్పింది గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకునే పరిస్థితి లేదు పారిశుధ్యం పనులు పూర్తిగా పడకేయడంతో ప్రజలు అనారోగ్యంతో సతమతమై వైద్యశాలలచుట్టూ తిరుగుతున్నారు. గ్రామాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు పెరుగుతున్నాయి. అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజల ఆవేదన చెందుతున్నారు. అసలే వానాకాలం ఈ మండలంలో చిన్న చిన్న పల్లె గ్రామాలు ఆదివాసులే ఎక్కువ ఉన్న ఈ గ్రామాలలో ఇండ్ల చుట్టూ పొలాలు బురదమయంతో నీరు





నిల్వ ఉండే మురికి గుంతలు ఉంటాయి రోడ్లపై మురికి నీరు చేరి దుర్వాసనతో కంపు కొడుతున్నాయి గ్రామంలో పడేసిన చెత్త కుప్పలు తెప్పలుగా ఉండిపోవటంతో దోమలు అధికంగా వృద్ధి చెందడంతో ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీలు కాలువలు పూర్తిగా గ్రామ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో మండలంలో గ్రామాలలో పరిస్థితి దారుణంగా మారిందని ప్రజల ఆవేదన ఇప్పటికే గ్రామాలలో విష జ్వరాలతో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వచ్చి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని అసలే వర్షాకాలం ఈ సీజన్లో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయి అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తుంటాయి ఆనాటి కాలంలోనే గ్రామపంచాయతీలలో గ్రామాలలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ ఇంటింటికి దోమల మందు పిచికారి చేసేవాళ్ళని కనీసం ఈ కంప్యూటర్ టెక్నాలజీ పెరిగిన ఈ ప్రపంచంలో మండల అధికారులు నిర్లక్ష్యమా లేదా జిల్లా అధికారులు నిర్లక్ష్యమా వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు పైన దాటిన మండలం పరిధిలోని గ్రామాలలోని పారిశుద్ధం పడకేసిందని గ్రామ గ్రామాలలో వాడ వాడన చెత్తకుప్పల పేరుకొని ఉన్నాయని డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి రోడ్డు పైకి పారుతున్నాయని అధికారుల పాలన గాడి తప్పిందని దోమల బెడద విపరీతంగా పెరగడంతో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తో ప్రజలు అనారోగ్యంతో సతమతమై వైద్యశాలల చుట్టూ తిరుగుతున్నారని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు కూడా లేవని నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ కూడా ఇంతవరకు చేసిన దాఖలాలు లేవని జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రతి గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ చేయాల్సి ఉంది .కానీ అది కూడా పంచాయతీలలో పడకేసిందని ఇంత దారుణం పురాతన కాలంలో కూడా చూడలేదని కనీసం ఆ కాలంలో నైనా ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేశారని ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఈ ఆదివాసి మండలాన్ని పట్టించుకోని ఇక్కడున్న ఆదివాసి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పారిశుద్య చర్యలు చేపట్టాలని పరిశుభ్రతను కాపాడి ఆదివాసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రహదారివెంట పొంచి ఉన్న ప్రమాదం..!!

**-ఆందోళనలో వాహనదారులు, స్థానికులు**

**-పట్టించుకోని అధికారులు ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా...?**

**-కూసుమంచి మండల ఆర్ అండ్ బీ ఏఈ ఎవరు..?**

**-అధికారుల నిర్లక్ష్యం..కాకూడదు శాపం**

**(కూసుమంచి ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి వెంట దర్గా సమీపంలో ఉన్న మోడువారిన భారీ చెట్టు ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏక్షణాన కూలుతుందో తెలియని పరిస్థితి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఆ చెట్టును ఆర్అండ్‌బీ శాఖాధికారులు తొలగించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.)**

**కూసుమంచి, జులై10 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలంలో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి వెంట ఉన్న మోడువారిన భారీ చెట్లు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏక్షణాన కూలుతాయో తెలియని పరిస్థితి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. వాటిని ఆర్అండ్‌బీ శాఖా అధికారులు తొలగించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎండిన చెట్లు కూలితే గాని పట్టించుకోరా? అని మండిపడుతున్నారు. కూసుమంచి మండలంలోని హైదరాబాద్, సూర్యాపేట ప్రధాన రహదారి నిత్యం వాహనాల రద్దీగా ఉంటుంది. ఏ నిమిషం కూడా వాహనాలు రాకుండా ఉండదంటే అతిశయోక్తికాదు. మరోవైపు వాహనాలు, ప్రజల రాకపోకలతో ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ఈదురుగాలులకు ఇప్పటికే వాటి కొమ్ములు విరిగి కింద పడుతున్నాయి. ఆ సమయంలో చెట్టు కింద ఉండే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కూసుమంచి మండలకేంద్రంలో ప్రధాన రహదారి వెంట





ఎండిన చెట్టు కూలేందుకు సిద్ధంగా ఉంది. అది ప్రమాదవశాత్తు కింద కూలితే ఆసమయంలో ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న వాహనాలకు, ప్రజలకు పెను ప్రమాదం తప్పదు. మండలంలో ప్రతి సోమవారం సమీపంలోనే వారాంతపు సంత జరుగుతుంది. వేలాది మంది క్రయ, విక్రయదారులతో రోడ్డు రద్దీగా ఉంటుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే రహదారివెంట ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్టును తొలగించి ప్రయాణీకుల, వాహనదారుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

# శోభాయమానంగా పోకల దమ్మక్క వారి నగరసంకీర్తన

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో పోకల దమ్మక్క శోభాయాత్ర పట్టణ పురవీధులలో ఘనంగా సాగింది. రామయ్య పరమభక్తురాలు, అపార శబరిగా పేరొందిన పోకల దమ్మక్కను స్మరిస్తూ ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం ఆవరణంలోని ఆంజనేయస్వామి వారి దమ్మక్క విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపి నగర సంకీర్తన క్రతువును నిర్వహించారు. ముందుగా గిరిప్రదక్షణ గావించి గ్రామపంచాయతీ మీదుగా హరిత హోటల్ వద్ద దమ్మక్క విగ్రహం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు గావించారు. అక్కడి నుంచి అంబేద్కర్ సెంటర్, పాత




ఎల్ఐసీ ఆఫీస్ రోడ్డు, తాతగుడి సెంటర్, సూపర్‌బజార్, రాజవీధి మీదుగా ఈ నగర సంకీర్తన సాగింది. అనంతరం దేవస్థానం ఆవరణంలోని బేడా మండపం వద్ద శ్రీసీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల వద్ద పోకల దమ్మక్క పేరిట ఆదివాసీ గిరిజనులు సమర్పించిన వివిధ పుష్పాలు, ఫలాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాగా ప్రతి యేడు రామయ్యను గిరిజనుల కుగ్రామాలను తీసుకుని వెళ్ళి గిరిజనులు ఆరాధించే విధంగా వారి చేతులమీదుగా పూజా క్రతువులను నిర్వహింపజేయడం ఆనవాయితీ. కాగా ఈ యేడు ములుగు జిల్లా వెంకటాపురంలోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయంకు భద్రాద్రి రామయ్య ప్రచార మూర్తులను రామరథం ద్వారా తీసుకుని గిరిజనుల సమక్షంలో కళ్యాణ క్రతువులను నిర్వహించారు. ఈ కళ్యాణ క్రతువులో దేవస్థాన ఉపప్రధానార్చకులు అమరవాది శ్రీనివాస రామానుజాచార్యులు, ముఖ్య అర్చకులు కోటి విష్ణువర్ధన్‌ఆచార్య, వెంకట్,దేవస్థాన సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, సీసీ శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ఖమ్మం కల్చరల్ జూలై 10 ప్రభాతవార్త:**



ఖమ్మం ఖానాపురం హవేలి బైపాస్ రోడ్డు విజయనగర్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం, సారధి నగర్ సాయిబాబా మందిరం, గాంధీచౌక్ సాయి మందిరం లలోగురువారం ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు . ఉదయం 5 గంటల నుండి బాబా వారికి కాకడ హారతి , గురుపూజ , విశేష పూజలు , సాయి సత్య వ్రతాలు ఘనంగా జరిగాయి . మధ్యాహ్నం హారతి తర్వాత అన్న ప్రసాద వితరణ నిర్వహించారు . సాయంత్రం సాయి భజన కార్యక్రమం కూడా జరిపారు . ఈ కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య , వైస్ ఛైర్మన్ బుద్దా రామకృష్ణ , జనరల్ సెక్రటరి పెంట్యాల వెంకటనర్సయ్య , జాయింట్ సెక్రటరి చంద్ర వీరభద్రరావు , ట్రెజరర్ కవులూరి అప్పారావు , సభ్యులు మండెపూడి కృష్ణయ్య , దొడ్డా నరసింహారావు , భూక్యా భిక్షపతి , స్థానిక కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ మాజీ కార్పొరేటర్ తోటకూర రామారావు, వేములపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .



# సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి
- సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, జూలై, 10, ప్రభాతవార్త :**

సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 202425 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్



పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 202425 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 202526 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు.ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా శంకర్ బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం జూలై 10, ప్రభాతవార్త:**



ఖమ్మం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా టి. శంకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆయన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించడంతో పలువురు అధికారులు మెడికల్ కళాశాల సిబ్బంది, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులు సిబ్బంది శంకర్ ను సన్మానించి అభినందించారు.

# మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం
- జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**ఖమ్మం, జూలై 10, ప్రభాతవార్త :**


మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ




సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వాకీ టాకీలతో పట్టణ పర్యవేక్షణ మరింత మెరుగ్గా

**ప్రభాతవార్త ఖమ్మం:**



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న జవాన్లకు డ్యూటీ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి వాకీ టాకీలు అందజేయడం జరిగింది. ఈ వాకీ టాకీల వాడకంతో జవాన్ల కదలికలపై సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతోంది. ప్రతి జవాన్ వాకీ టాకీ ద్వారా కనెక్ట్ అయ్యి, తాను పనిచేస్తున్న ప్రదేశాన్ని నగరపాలక సంస్థకు తెలియజేస్తున్నారు. దీని ఆధారంగా ఖమ్మం నగరపాలక సంస్థలోని నియంత్రణ గదిలో ఉన్న అధికారులు – జవాన్ ఎక్కడ పని చేస్తున్నాడు, ఏ టైం కి డ్యూటీకి వచ్చారు, ఎప్పుడు వెళ్లారు, ఎలాంటి పనులు చేపట్టారు – అన్నీ వాకీ టాకీ ద్వారా లైవ్ లోకేషన్ ఆధారంగా తెలుసుకోవచ్చు. ఈ చర్య ద్వారా పనిచేసే సిబ్బంది సమర్థత పెరగడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహకరించనుంది. జవాన్ల సమర్థవంతమైన సమన్వయం, హాజరు మరియు కర్తవ్య నిబద్ధతను పర్యవేక్షించేందుకు ఇది ఒక ప్రయోగాత్మక మరియు ప్రగతిశీల చర్యగా నిలుస్తోంది. "వాకీ టాకీలు అందుబాటులో ఉండడం వల్ల ప్రతి జవాన్‌పై నిఘా ఉంచడం సులభతరమవుతుంది. వారి పనితీరు మరియు సమయపాలనపై పూర్తి సమాచారం ఉన్నందువల్ల, అవసరమైన మార్పులు, అభివృద్ధులు వేగంగా చేపట్టవచ్చు," . ఖమ్మం నగరపాలక సంస్థ పట్టణ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర మౌలిక సేవల నిర్వహణలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నది.

# నీట్ స్టేట్ ఫలితాలలో న్యూవిజన్‌కు 29వ ర్యాంకు

**ఖమ్మం విద్యా విభాగం, జూలై 10, ప్రభాతవార్త:**

గురువారం వెలువడిన నీట్ 2025 రాష్ట్రస్థాయి ఓపెన్ కేటగిరి ఫలితాలలో మాచినేని ఆకాంక్ష 89వ ర్యాంకు, కేటగిరిలో పిల్లలమర్రి సంహిత 29వ ర్యాంకు సాధించిందని, తమ కళాశాల నుండి ఈ ఏడాది కేవలం 75 మంది విద్యార్థులు నీట్2025 పరీక్షకు హాజరుకాగా వారిలో 40 శాతం మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించడానికి అవకాశం కలిగిందని 98శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారని కళాశాల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. వివిధ క్యాటగిరిల్లో పిల్లలమర్రి సంహిత 29, ముప్పా వైష్ణవి 33, లకావత్ సాయి చరణ్ సింగ్86 ,మాచినేని ఆకాంక్ష 89, బానోత్ గోపిచంద్ 91, ముత్తినేని భిందు ప్రియ 163, మిన్హాజ్ ఆరా 178, భూక్యా సాయి శృతి 264, రాజపుత్ర శీతల్ 275, ఏర్పుల సూర్యతేజ 297, తేజావత్ దివ్య 327, బానోతు చైతన్య సాయి 345, గట్టిగుండె అనుప్రియ 427. కాకి వేదనందన 528, భూక్యా అక్షిత 531, మేరుగు వందన 598, చింతరెడ్డి హాసిని రెడ్డి 648, కంచెపోగు సుష్మా 695, జర్పుల వివేక్



నాయక్ 741, బోడ యశ్వంత్ 743, షేక్ అంజుమ్ 756, గంగావ్ల గీతిక జైన్ 795, బండేల అక్షిత్ 986. కళాశాలను ప్రారంభించిన నాటి నుండి జాతీయస్థాయి ప్రతిష్ఠాత్మక పోటీపరీక్షల్లో పరిమిత సంఖ్య గల విద్యార్థులతో జాతీయస్థాయి ర్యాంకులు, ఉత్తమ మార్కులు సాధిస్తూ జిల్లాస్థాయిలోనేగాక, రాష్ట్రస్థాయిలోనూ బెస్ట్ జూనియర్ కళాశాలగా న్యూవిజన్ నిల్చిందని తెలిపారు. ఖమ్మం ఇతర ఏ జిల్లాలలో సాధించనటువంటి ఉత్తమ ర్యాంకులు న్యూవిజన్ కళాశాల సాధిస్తూ, రాష్ట్ర అగ్రగామిగా నిల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ సి. హెచ్.జి.కె. ప్రసాద్ , అకాడమిక్ డైరక్టర్ కార్తిక్ , డైరక్టర్ సి.హెచ్. గోపిచంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

## పిండిప్రోలు రాజకీయ కక్షల కేసు కొట్టివేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

**ప్రభాతవార్త ఖమ్మం:**

రెండు రాజకీయ పార్టీల నడుమ ఆధిపత్య పోరులో భాగంగా జరిగిన పార్టీ గొడవల్లో 2019లో నమోదైన కేసును ఈ రోజు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొట్టేశారు. రాజకీయ గొడవల నేపథ్యంలో తాత వెంకట క్రిష్ణయ్య అనే వ్యక్తి కొండమీది భద్రయ్య అనే వ్యక్తి తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, తన పై దాడి చేసి, గల్లా పట్టుకొని నెట్టి, తన కొడుకు ఎక్కడకున్నాడో చెప్పమని, అతని అంతు చూస్తామని బెదిరించారంటూ తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందారోపితుడి పై ఐపీసీ సెక్షన్ 294(వ), 452, 323, 427, 506 కింద కేసు నమోదు చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టు సాక్షులను విచారించి, ఇరు వర్గాల వాదనలను పరిగణలోకి తీసుకొని పై విధంగా తీర్పు ఇచ్చింది. నిందితుల పై నేరం రుజువు కానందున ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిందితుల పై కేసు కొట్టేసింది. నిందితుల తరపు న్యాయవాదిగా రాయల్ పావెల్ వ్యవహరించారు.

# వనమహోత్సవం

**- మణుగూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులతో**

**కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 ః



అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండలం సాంబాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాకను హరితవనంగా మార్చాలని, ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆకుపచ్చ తెలంగాణ సాధనను లక్ష్యంగా పెట్టుకొని వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తుందన్నారు.



అడవులుంటేనే వర్షాలు విస్తారంగా కురుస్తాయని, అడవులతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ప్రజలు ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, చైతన్యనాయుడు, తమ్మిశెట్టి సాంబ, గుండగాని నాగేశ్వరరావు, ఎస్.రవీందర్‌రెడ్డి, సీతయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ**

మణుగూరు మండలం రామానుజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కింద ఒక ఇంటికి రూ.5లక్షలు ఇస్తుందన్నారు. ఈ పథకం దేశానికి ఆదర్శప్రాయమని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని, ఎవరు అధైర్యపడవద్దన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో చేతివాటం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అలాంటివారిపై కఠినచర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.




## అత్యంత భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 ః



మణుగూరు మండలంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు గురుపౌర్ణమి జరుపుకున్నారు. మండలంలోని అశోక్‌నగర్‌లోగల శ్రీ సాయినాథుని ఆలయంలో, గుట్టమల్లారం గ్రామంలో శ్రీ అనంతర సద్గురు ఆత్మభోదామృత గాయత్రి జ్ఞానపీఠం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా గుండు సురేష్**

పినపాక ప్రభాతవార్త, జూలై 10:

మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామపంచాయతీలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ వ్యాపారస్తులు గురువారం వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వర్తక వ్యాపారస్తులు తమ భవిష్యత్ కార్యాచరణ నిమిత్తం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా గుండు సురేష్, ఉపాధ్యక్షుడిగా గీదా సురేష్ బాబు ( సాయి ), ప్రధాన కార్యదర్శిగా ఆకుల సత్యనారాయణ, కోశాధికారిగా వెలదండి లక్ష్మణరావు, కార్యదర్శిగా సానికొమ్ము వెంకటరెడ్డి,ప్రచార కార్యదర్శిగా గంజాయి మురళి, గౌరవ అధ్యక్షులుగా మార్తా నరసింహారావు,గడ్డం సతీష్ బండి రమేష్, గౌరవ



సలహాదారులుగా వల్లబోజు లక్ష్మణాచారి భాస్కర్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులుగా కమలాకర్ రాంబాబు ఆదినారాయణ నరేష్ వేణు రమేష్ మోహన్ రావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం నూతన అధ్యక్షుడు గుండు సురేష్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన వార్తక సంఘం అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వ్యాపారస్తులకు సంబందించి ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడానికి తను కృషి చేస్తానని తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 ః




బీజేపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు మణుగూరు మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా మణుగూరు బాపూజీనగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.బ్రహ్మయ్య, బి.విజయలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, పట్టా భిక్షపతి, కమసాని వీరమధుసూదన్, రామకృష్ణ, నర్సింహారావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**- ఆలయాలలో అన్నదానలు ఏర్పాటు చేసిన భక్తులు**

పినపాక ప్రభాతవార్త, జూలై 10:

గురు పౌర్ణమి సందర్భంగా గురువారం మండల పరిధిలోని పలు ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి. భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జానంపేట ఈ బయ్యారం సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని దుగినేపల్లి, రెడ్డిగూడెం, చెగరచర్ల, జానంపేటలో ఉన్న పాఠశాలలో మండల బిజెపి అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువ కప్పి బహుమతులు ఇచ్చి సత్కరించడం జరిగింది.అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ మొదటి గురువు వ్యాస మహర్షి గురించి మాట్లాడి



పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు గురువుల విశిష్టత తెలియజేస్తూ ప్రతి విద్యార్థి గురువుల బోధనను వినాలని, గురువులు కోరుకునేది తమ శిష్యులు మంచి స్థాయిలో ఉండాలనే అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పటేల్ వెంకటనారాయణ, చిలకమర్రి లక్ష్మణ్, మేడిశెట్టి బాబ్జి, సుంకరి నాగార్జున, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంతోనే అభివృద్ధి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 ః

ప్రజాప్రభుత్వంతోనే అన్నిరకాల అభివృద్ధి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని తిర్లాపురం, రామానుజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లో రూ.35లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేస్తుందన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, చైతన్యనాయుడు, తమ్మిశెట్టి సాంబ, నాగేశ్వరరావు, సీతయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రేగా కాంతారావుకు ఎమ్మెల్సీ కవిత పరామర్శ

కరకగూడెం, ప్రభాతవార్త:

మాతృ వియోగంతో బాధపడుతున్న బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం పరామర్శించారు. రేగా స్వగ్రామమైన సమత్ బట్టుపల్లిలో ఆయన తల్లి నర్సమ్మకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు.



# సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలి



**ఇల్లందు టౌన్, జూలై 10, ప్రభాతవార్త:**

ఇల్లందులో రాజ్యమేలుతున్న సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలని బిజెపి మండల అధ్యక్షుడు భట్టు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అబ్కారి శాఖ సీఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఎక్కువ అవ్వడమే కాకుండా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు (క్వార్టర్ బాటిల్ పై రూ. 50 ) విక్రయిస్తూ సామాన్య ప్రజల జేబులను కొల్లగొడుతున్నారన్నారు. పట్టణంలోనిని వైన్ షాపుల యాజమాన్యం సిండికేట్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అందువల్లనే వైన్ షాపులల్లో ప్రజలకు అవసరమైన మద్యం అందుబాటులో ఉండడం లేదన్నారు. కొత్త కొత్త బ్రాండ్ల వల్ల ప్రజల ఆరోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, సిండికేట్ వ్యవస్థ వల్ల రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాన్ని సైతం గండికోడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఇండియాలో భాగంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ పేమెంట్ ను ప్రోత్సహిస్తుంటే సిండికేట్ వ్యవస్థలో ఆన్లైన్ పేమెంట్ ను తీసుకోకుండా, జిఎస్టి లు కట్టకుండా రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాన్ని రాకుండా ప్రజల ఆదాయాన్ని బ్లాక్ మనీ చేసుకుని సిండికేట్లుగా తయారై తింటున్నారని ఆరోపించారు. తక్షణమే సిండికేట్ వ్యవస్థ, బెల్ట్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో అబ్కారీ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజేష్, శ్రీకాంత్, రాంచందర్ నాయక్, వీరన్న, ప్రవీణ్, బుచ్చన్న, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దిండిగాల జన్మదిన వేడుకలు..



**ఇల్లందు అర్బన్, జూలై 10, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున దిండిగాల రాజేందర్ జన్మదిన జరుపుకోవడం సంతోషకరమని, ఆ సత్య సాయి బాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి వారు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండి భారత రాష్ట్ర సమితిలో మరింతగా సేవలు అందించి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశి, వైద్యశాల ఆవరణలో మొక్కను నాటారు. అదేవిదంగా కరెంట్ ఆఫీస్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారదా, సంద బిందు, చీమల సుజాత, వాంగుడోత్ తార, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీరా భావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, రాచపల్లి శ్రీను, బర్మావత్ లాల్ సింగ్, కడకంచి వీరస్వామి, సంద ప్రవీణ్, నారపాక వసంతరావు, ఎలమందల వాసు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, నారాయణమ్మ, మదర్ బి, బోప్పి భాగ్యలక్ష్మి, తాటి మోనిక, మునిగంటి శివ, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, సన రాజేష్, చాంద్ పాషా, నెమలి నిఖిల్, సర్దార్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్ రావు, లలిత్ కుమార్ పాసి, శ్రీను, మహేష్, వైకుంఠం, కిషన్ పాసి, వార రమేష్, పరికపెల్లి రవి, కొండూరు రవికాంత్, దుంపటి కృష్ణయ్య, గడ్డి శ్రీను, సయ్యద్ బాబా, మీరజ్ బేగ్, దుంపటి కృష్ణ, కమురుద్దీన్, ఇమ్రాన్, బజారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై క్షత్రప్రదర్శ పాల్గొన్న ఏడీఏ సరిత, ఏవో వాణి

**కూసుమంచి, జూలై 10 (ప్రభాతవార్త) :**





కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం గ్రామంలో సారబుడ్ల కృష్ణారెడ్డి అనే రైతు ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40శాతం కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని తెలిపారు. నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ఈ నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని, ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని, విచక్షణ రహితంగా పురుగుమందులు, ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు కోసం దళారులను నమ్మి మోసపోవద్దు.!

## - దరఖాస్తు చేసిన 20 రోజులకి రేషన్ కార్డు వస్తుంది.!

## - తాహసిల్దార్ లూథర్ విల్సన్



**తిరుమలాయపాలెం, జూలై 10(ప్రభాతవార్త) :**

తెలంగాణ ప్రభుత్వం ఆహార భద్రత కార్డు ఎలాంటి ఖర్చు లేకుండా అర్హులకు అందించేందుకు మార్గదర్శకాలు రూపొందించింది అని లబ్ధిదారులకు రేషన్ కార్డు జారీ విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని తాహసిల్దార్ లూథర్ విల్సన్ తెలిపారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రజలంతా రేషన్ కార్డు కోసం మధ్యవర్తుల్ని సంప్రదించి ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని నేరుగా మీ సేవలో ఆన్లైన్ చేసిన 20 రోజుల తర్వాత ఎంక్వయిరీ చేసి రేషన్ కార్డు అందిస్తామని ఆయన తెలిపారు. నూతన రేషన్ కార్డు అయిన పాత రేషన్ కార్డులో కుటుంబ సభ్యులు చేర్చాలన్న ఎవరికి డబ్బులు ఇవ్వకుండా నేరుగా మీ సేవ కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన ఆన్లైన్ రుసుము చెల్లించి ఆన్లైన్ చేసిన కాపీని తాహసిల్దార్ కార్యాలయంలో ఇచ్చినట్లయితే ఎంక్వయిరీ చేసిన అనంతరం 20 రోజుల తర్వాత రేషన్ కార్డు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆహార భద్రత కార్డు కోసం పలు నిబంధన లను రూపొందించిందని ఆహార భద్రత కార్డు పొందే వారికి 7.5 ఎకరాల మెట్ట 5.5 ఎకరాల మాగాన్ని వ్యవసాయ భూమి ఉంటే రేషన్ కార్డు కి అర్హులు కాదని దిగున ఉన్నవారు అర్హులు అవుతారని రేషన్ కార్డు కోసం మధ్యవర్తుల్ని నమ్మి మోసపోవద్దని తాహసిల్దార్ కార్యాలయంలో కానీ దళారులకు కానీ రేషన్ కార్డు కోసం డబ్బులు ఇవ్వకుండా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకి అందిస్తామని ఆయన తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# డ్రగ్స్ బెల్ట్ షాపులను నియంత్రించాలని ఏఐవైఎఫ్ డిమాండ్



**ఇల్లందు అర్బన్, జూలై 10, ప్రభాతవార్త :**

పట్టణంలోని గుళ్ళు బళ్ళు తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలు నియంత్రించాలని అదేవిధంగా స్కూళ్లకు ఆనుకొని దేవాలయాలకు, బస్టాండ్ సమీపంలో ఉన్న వైన్స్, బెల్ట్ షాపులు తొలగించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ, మెయిన్ రోడ్ హైస్కూల్ ను అనుకొని ఉన్న బెల్ట్ షాపుల ద్వారా వెలువడే దుర్వాసనలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని, స్కూల్ ముందు వ్యాపార సముదాయంగా మార్చిన చిరు వ్యాపారులకు నూతన మార్కెట్లో వెసులుబాటు కల్పించి అక్కడి నుండి వారిని తరలించాలని, ఇల్లందు వ్యాప్తంగా ఉన్న పాన్ షాప్ లలో మాదక ద్రవ్యాల నియంత్రణ రీత్యా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, పట్టణ కార్యదర్శి ఈర్ల రవి మండల కార్యదర్శి అనిల్ యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ యాకేష్, నాయకులు ఇమ్రాన్, గణేష్, శివ,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఇల్లందుటౌన్, జూలై 10, ప్రభాతవార్త:**



గురు పౌర్ణమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని లలిత కళామందిర్ సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ జి. మోతిలాల్, డాక్టర్ కవిత పాల్గొని సాయినాథుడికి శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం బాబా దివ్యచరణాల్లో మొక్కులు వేసి ప్రార్థనలు చేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద భక్తుల రద్దీ కనిపించగా, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సాయిబాబాకు నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం కూడా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేట ప్రభుత్వ ఆసుపత్రిలో కవల పిల్లలు జననం

**అశ్వారావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం పండంటి కవల పిల్లలు జన్మించడం జరిగింది. మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన కోడె లక్ష్మి పురిటి నొప్పులు వస్తుంటే అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి తీసుకు వచ్చారు. కాగా గైనకాలజిస్ట్ డాక్టర్ మోనిక ఆమెను పరిశీలించి సాధారణ కాన్పు అవ్వక పోవడం తో ఎమర్జెన్సీ ఎల్ఎస్సిఎస్ ఆపరేషన్ చేసి ఇద్దరు కవలలకు పురుడు



పోశారు. ఇద్దరు కవలలో ఒకరు బాబు( 2.5 కెజి), పాప (2.3కెజి)ల బరువుతో జన్మించారు. ఆమెకి ఇది మూడవ కాన్పు కాగా తల్లి పిల్లలు ఇద్దరు మంచి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ మోనిక తెలిపారు. అశ్వారావుపేట ఆపరేషక్ థియేటర్ ప్రారంభం అయినప్పటి నుండి కవల పిల్లలు పుట్టడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్తు డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్, నర్సిగ్ ఆఫీసర్ సుజాత, ఎఎన్ఎం స్వరూప రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పామాయిల్ సాగుపై రైతులకు మెగా డ్రైవ్

**దమ్మపేట, జ్యూలై 10 ప్రభాతవార్త:**



తెలంగాణ ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ ఆద్వర్యంలో గురువారం దమ్మపేట మండలంలోని దురదపాడు, లింగాలపల్లి గ్రామాలలో పామాయిల్ సాగుపై రైతులకు మెగా డ్రెవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు కోర్సా వెంకటేశ్వరరావు, పొట్ట చుక్కమ్మలకు చెందిన 10, 6 ఎకరాల్లో మెగా పామాయిల్ డ్రెవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా దమ్మపేట మండలం లో 147 ఎకరాల్లో 63 రైతులు మొక్కలు నాటారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, ప్రభుత్వ రాయితీలు మొద్కలెన అంశములు రైతులకు వివరించారు. పామాయిల్ ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరము నుండి గెలలు దిగుబడి ఆదాయం మొద్కలె 35 సంవత్సరాల వరకు దిగుబడి, ఆదాయం పొందవచ్చన్నారు. తోటలో 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో లాభం పొందవచ్చు. 4 సంవత్సరాల వరకు పంట



యాజమాన్యం, నిర్వహణ అంతర పంటల సాగు గాను ఎకరానికి రూ.4200ల చొప్పున ప్రభుత్వం రాయితీ అందజేస్తుందన్నారు. ఈ పంటకు కోతులు, దొంగలు బెడద, దళారీ వ్యవస్థ ఉండదని రైతు పండిరచిన గెలలకు కచ్చితమైన మార్కెటింగ్ వ్యవస్థ సదుపాయం ఉంటుందన్నారు. రైతుకు రూ.1లక్ష నుండి రూ.1.50లక్షల వరకు ఎకరానికి స్థిరమైన ఆదాయం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పామాయిల్ ధర టన్నుకు రూ.17వేల నుండి రూ.21వేల వరకు ఉందని కావున నీటి వసతి గల ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ చేపట్టుటకు మొగ్గుచూపాలని తెలిపారు. పామాయిల్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఫీల్డ్ ఆఫీసర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని కావున రైతులు పామాయిల్ సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిఓ రాధాకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్లు సతీష్, అప్పారావు, అర్షద్ అలాగే రైతులు సోయం ప్రసాద్, మడకం రాజేష్, ఎర్రా వసంతరావు, తుమ్మల శేషుబాబు, కాసాని ప్రసాద్, కాసాని మంగేశ్వరావు, బుక్క గంగాధర్ తదితర రైతులు పాల్గొన్నారు.


## భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం

### - పలువరు గురువులకు శాలువాలతో సత్కారం

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 10 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ అశ్వారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురు సాక్షాత్ పరబ్రహ్మ అని భావించే మన భారతీయ సంస్కృతిలో గురువులకు ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో జరిపి మండలంలో పలు రంగాలకు చెందిన గురువులు, విద్యా గురువులు, వృత్తి విద్య నేర్పే గురువులకు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, పండ్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సంతపూరి భారతి, జిబిఆర్ పట్నాయిక్(భూపతి మాస్టర్), టైలరింగ్ శిక్షకులు ఆరేపల్లి సాంబశివరావు, యోగా గురువు గొంట్ల శ్యామ్,



వ్యాయామ శిక్షకులు కలకోటి లక్ష్మీ నారాయణలను ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్ మాట్లాడుతూ సంఘానికి మార్గదర్శకులుగా నిలిచే గురువులు దేశ నిర్మాణానికి ఆధారమని, గురువులను సత్కరించుకునే అర్హుదెన అవకాశం గురు పూర్ణిమ ద్వారా లభిస్తుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ గురు పరంపరను గౌరవిస్తూ ప్రతి ఏడాది ఈవిధంగా గురు పూజోత్సవాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మండల ఉపాధ్యక్షులు జల్లిపల్లి అరవింద్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలను, గురు శ్రేష్టతను భావప్రధంగా చూపించే ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో గురువుల ప్రాముఖ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షులు జల్లిపల్లి అరవింద్, మండల కార్యదర్శి దూపకుంట్ల నరేష్, జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, జిల్లా సీనియర్ నాయకులు నూనె హనుమంతరావు, రావిక్రింది కుమార్ రాజా, బుడిపుటి శ్రీను, శీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మారిన విద్యుత్ అధికారుల, సిబ్బంది ఫోన్ నెంబర్‌లు

**అశ్వారావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో గల విద్యుత్ అధికారుల, సిబ్బంది, విద్యుత్ ఉప కేంద్రంలోని ఫోన్ నెంబర్‌లు మార్చడం జరిగిందని అశ్వారావుపేట ఎడిఈ ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట సబ్ డివిజన్ కార్యాలయం కొత్తనెంబర్ 8712485983, అశ్వారావుపేట సెక్షన్ ఎఈ 8712485984, ఎల్ఐ 8712485985, ఎల్ఎం 8712485986, ఎల్ఎం అచ్యుతాపురం 8712485987, అశ్వారావుపేట సబ్‌స్టేషన్ 8712485988, నారంవారిగూడెం సబ్ స్టేషన్ 8712485989, గంగారం సబ్ స్టేషన్ 8712485990, వినాయకపురం సెక్షన్ ఎఇ 8712485991, ఎల్ఐ వినాయకపురం 8712485992, ఎల్ అనంతారం 8712485993, వినాయకపురం సబ్ స్టేషన్ 8712485994, నారాయణపురం సబ్ స్టేషన్ 8712485995లుగా తెలిపారు. కావున వినియోగదారులు గమనించి ఈ కొత్త నెంబర్‌ల ద్వారా తగు సేవలు పొందాలని పేర్కొన్నారు.




## పిండ ప్రధానం చేస్తూ వినూత్న నిరసన

**దమ్మపేట రూరల్ జూలై 10 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు వద్దని ఆర్టీసీ బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు పిండం ప్రదానం చేస్తూ వినూత్న నిరసనను తెలిపారు. పెట్రోల్ బంకుకు వ్యతిరేకంగా 11 రోజుల నుంచి రిలే దీక్షలు చేపట్టారు. ఆర్టీసీ అధికారులు స్పందించకపోవడంతో వినూత్న ఉద్యమకారులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఆర్టీసీ ప్రాంగణంలో లో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని నిలిపివేయాలని, బస్టాండ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేస్తున్నామని అధికారికంగా తెలియజేసేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టిసి పరిరక్షణ కమిటీ సభ్యులు సున్నం, శ్రీను ఎస్.కె రహీం, ఎస్కె వలి ,పాశం రవి, ఉడతనేని విశ్వేశ్వరరావు, నల్లగట్ల సత్యంబాబు, గొర్రెపాటి చిన్ని తంబళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**దమ్మపేట రూరల్ జూలై 10 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు గురువారం తనిఖీ చేశారు. అలాగే మండలంలో ఉన్న ఎరువులు లభ్యత గురించి వివరాలు సేకరించారు. రైతులు ఎరువుల, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని వాటి వాడకాన్ని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తూ ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులను వాడాలో తెలుసుకుని ఎరువులు వాడాలని ఆయన సూచించారు. అవసరమైన మేరకే రైతులు ఎరువులు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.

## విజయవంతమైన హెల్త్ క్యాంప్

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 10 ప్రభాతవార్త:**




మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ విజయవంతం అయింది. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఉచిత హెల్త్ క్యాంప్‌తో పాటు క్యాన్సర్ ముందు జాగ్రత్త పరీక్ష శిబిరం నిర్వహించారు. దాదాపు 200ల మంది రోగులు హాజరు కాగా వారికి మ్యామోగ్రఫీ, ప్యాపు స్మియర్, ఛాతీ ఎక్స్‌రే, ఇసిజి, ర్యాండమ్ బ్లడ్ షుగర్, బిపి ఓరల్ పరీక్షలు, క్లినికల్ ఎగ్జామినేషన్ తదితర వైద్య సేవలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


వైరా, జులై 10, (ప్రభాతవార్త):



వైరా పట్టణంలోని ఐదో వార్డులో సాయినగర్‌లో ఉన్న వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం, గండగలపాడు క్రాస్ రోడ్డులో ఉన్న సాయిబాబా దేవాలయం నందు భక్తులు గురుపౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై షిరిడి సాయిబాబా మందిరంలో ఆరు గంటల నుండి కాగర హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నదీజలాలతో స్వామి వారికి అభిషేకాలు అలంకారాలు, అర్చనలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం, తీర్థప్రసాద వితరణ బాబా వారికి లడ్డు వేలంపాట నిర్వహించారు. 12గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు. మందిరంలో నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీవాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు రంగుపట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండల ఆదిత్య అనంతరాయశర్మ, ఆశిష్ ఫౌండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆషాడ బహుళ భాగ్యం రోజున బాబా వారికి 108 కలశాలతో అభిషేకాలు నిర్వహిస్తారని తదనంతరం మహా పూర్ణాహుతి కళ శోద్వాసన మాలదీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూరినత, నాళ్ళ అప్పారావు, నూకల ప్రసాదరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, రాయల అన్నపూర్ణ, గుంటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా వంశీ చందర్ రెడ్డిని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

వైరా జూలై 10 ప్రభాతవార్త:



వైరా టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి ని గురువారం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కలవడం జరిగింది అనంతరం సన్మానించారు. వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి పార్టీ మరియు ప్రభుత్వ పదల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావుకి చల్లా వంశీచంద్రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,కాంగ్రెస్ పార్టీ నాయకుల కట్ల సంతోష్,కట్ల నాగరాజు,రేపర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫారెస్టు నిర్లక్ష్యంతోనే ప్లాంటేషన్ పోడు జరిలం

### - పోడుదారులకు న్యాయం చేయాలి: ఐద్వా

కారేపల్లి జూలై 10 ప్రభాతవార్త :



సింగరేణి మండలం మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యంతోనే జరిలం అయిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. గురువారం ప్లాంటేషన్ పోడు ప్రాంతాన్ని ఐద్వా, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు సందర్శించి పోడుదారులతో మాట్లాడారు .ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు తెలిపారు. న్యాయం అడిగితే కేసులు, నిర్బంధాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడుదారులను ఉద్దేశించి ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ పోడు ప్లాంటేషన్ చేసే సమయంలోనే ఫారెస్టు అధికారులు స్పందించి పోడు భూమి సర్దుబాటు చేస్తే సమస్య ఇంత జరిలం అయ్యేది కాదన్నారు. ప్లాంటేషన్ భూమికి మరో చోట పోడు చూపుతామని ఆశ చూపి ప్లాంటేషన్ చేసిన తర్వాత పోడుదారులపై బెదిరింపు చర్యలు పాల్పడటం సహేతకం కాదన్నారు. ప్లాంటేషన్ బాధితులది న్యాయమైన డిమాండ్ అని ఫారెస్టు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. పోడుదారులకు న్యాయం జరిగే వరకు ఐద్వా అండగా ఉంటుందన్నారు. పోడుదారులను కలిసిన వారిలో ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు పండగ కొండయ్య, వజ్జా రామారావు, కురసం శ్రీను, కనికరపు లక్ష్మీనారాయణ, జాటోత్ కిషన్, పోడుదారులు కరపటి అరుణ, ఈసం లక్ష్మి, ఎస్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన తమ భూమిని తమకు ఇప్పించండి

### - కామేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:



తమ అన్న ఆక్రమించిన తమ భూమిని తమకు తిరిగి ఇప్పిం చాలని కోరుతూ కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంబడిపూడి పద్మ అలియాస్ నిట్ట పద్మ అనే మహిళ గురువారం నిరసనకు దిగింది.ఆమె తెలిపిన వివరా లు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం జాస్తిపల్లి రెవెన్యూ పరిధిలో 184 సర్వే నెంబర్ లో 15 ఎకరాల భూమిని పండితా పురం గ్రామానికి చెందిన తమ తండ్రి అయిన తెలంగాణ రజా కార్ల పోరాట యోధుడు,సిపి ఎం సీనియర్ నేత స్వర్గీయ అంబడిపుడి సత్యం ఆయన కూతుర్లమైన తమ ముగ్గురికి రాయించాడని తెలిపారు.కానీ ఆ భూమి తమకు దక్కకుండా అక్రమంగా తమ అన్న,అతని కుమారుడు కబ్జా చేశారని అందులో కొంత అమ్ముకొన్నారని మరికొంత భూమిని అనుభవి స్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో తహసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన దిగి నట్లు తెలిపారు.దీంతో స్పం దించిన తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఆమెను ఆఫీస్ కి పిలిపించి మాట్లాడారు.40 ఏళ్ల క్రితం జరిగిన భూమి విషయం అని లోతుగా పరిశీలించి విచా రణ జరిపి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కానీ తమకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ నిరసనను కొనసాగిస్తానని పద్మ తెలిపారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త :



కామేపల్లిమండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆల యంలో హుండీలను గురువా రం లెక్కించారు.ఖమ్మం దేవా దాయ శాఖకు చెందిన పరిశీల కులు యం.అనిల్ కుమార్ పర్యవేక్షణ లో కార్యనిర్వాహణ అధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో లెక్కించారు.రూ. 30,935 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.వర ప్రసాద్, సిబ్బంది, భక్తులు తోటకూరి సత్యమయ్య, యం.శ్రీనివాసరావు, మోహన రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## తల్లాడలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

తల్లాడ, జూలై 10, ప్రభాతవార్త :



గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని పినపాక, అన్నారుగూడెం గ్రామాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పినపాకలోని రామాలయం ప్రాంగణంలో నెలకొనియున్న సద్గురు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నారుగూడెం ఆలయంలో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పిడిఎస్‌యూ జిల్లా కోశాధికారిగా శశికిరణ్ ఎన్నిక



తల్లాడ, జులై 10, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా పిడిఎస్‌యూ నూతన జిల్లా కోశాధికారిగా శశికిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ప్రకటించారు. పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ జనరల్ బాడి సమావేశం జరిగిన సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## నారపోగు వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన నాయకులు

తల్లాడ, జూలై 10, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన నారపోగు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, బేగ్ నాగుల్‌మీరా, నారపోగు ప్రసాద్, ప్రభాకర్, యలమర్తి బాబు, కంపాటి పుల్లారావు, యం. కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు...

## - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు...

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని జేవిఆర్ పార్కు ఎదురుగాఏంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో, కొత్తూరు గ్రామంలో ఏం చేసియున్న శ్రీ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా వేడుకలు గురువారం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను ప్రత్యేక ముస్తాబు చేసి శిరిడి సాయిబాబాను ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేసి ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు పై దేవాలయాలకు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ బాధ్యులు మొరిశెట్టి సాంబశివరావు, కిలారు వెంకటేశ్వరరావు, దోసపాటి రాజా, గుండు ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు తదితరులు స్వాగతం పలికి స్వామి వారి సన్నిధిలో దంపతులను ఘనంగా సన్మానించారు. మధ్యాహ్న హారతి అనంతరం స్వామివారి ప్రాంగణంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. సత్తుపల్లి పట్టణంతోపాటు కాకర్ల పెల్లి, బేతుపల్లి,కిష్టారం, కొత్తూరు, ఎన్టీఆర్ నగర్,రాజీవ్ నగర్, తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి స్వామివారికి పల్లకి సేవ సత్సంగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మందపాటి పద్మావతి జ్యోతి, పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# గ్యాస్ వినియోగంపై అవగాహన...

## - జాగ్రత్తలు పాటిస్తే... ప్రమాదాలను నివారించవచ్చు...

## - వందనపు సత్యనారాయణ

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :



నేటి సమాజంలో గ్యాస్ పొయ్యి వినియోగం ఎక్కువైన దృష్ట్యా, గ్యాస్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలను వాటిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సత్తుపల్లి శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ సర్వీసెస్ మేనేజింగ్ పార్ట్నర్ వందనపు సత్యనారాయణ వినియోగదారులకు వివరించారు. సత్తుపల్లి పట్టణం లోనికొత్తూరు సమీపంలోని మిస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండిన్ ఏరియా ఆఫీస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హైదరాబాదు వారి ఆదేశాల మేరకు, శ్రీ వెంకటేశ్వర ఇండిన్ గ్యాస్ సర్వీస్ సత్తుపల్లి వారు గురువారం గ్యాస్ వినియోగంపై వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా రాష్ట్ర



కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరవుగా, గ్యాస్ వినియోగంపై కళాశాల విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సమావేశంలో ఇండన్ గ్యాస్ మేనేజింగ్ పార్ట్నర్ వందనపు సత్యనారాయణ గ్యాస్ వల్ల జరిగే ప్రమాదాలను ప్రత్యక్షంగా ఓ సీసా, కప్పు, తీసుకొని వాటిలో కొద్దిగా గ్యాస్ నింపి అది చూడటానికి లోన ఏమీ లేనట్టుగా కనిపిస్తూ, అగ్గిపుల్ల గీస్తే బగ్గున మంట రావడంతో ఈ గ్యాస్ తీవ్రత దాని వల్ల జరిగే ప్రమాదాన్ని ఈ చిన్న చిట్కా ద్వారా సత్యనారాయణ వినియోగదారులకి కళ్ళకు కట్టినట్టుగా ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం ఈ గ్యాస్ వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఇండిన్ గ్యాస్ మేనేజింగ్ పార్ట్నర్స్ వందనపు సత్యనారాయణ, కోటగిరి సుధాకర్ , స్పాన్సర్ చేసిన బహుమతులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదగా విజేతలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిస్టు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, గుండు ఉమా, ఎన్ చంద్రావు, మాజీ కౌన్సిలర్ మందపాటి పద్మావతి జ్యోతి, మల్లూరు దిలీప్, కాలేజీ లెక్చరర్స్ విద్యార్థిని, విద్యార్థులు,ఇండిన్ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుల్లెట్ యాత్ర చేసిన పురోహితుడికి సన్మానం...

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనం బుల్లెట్ పై పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర చేసి దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శించిన సత్తుపల్లి పట్టణానికి చెందిన పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి ని సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గురువారం సన్మానించారు. 30 రోజులపాటు దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్మాత్మిక యాత్రను పూర్తి చేసిన క్రమంలో ఆయన్ను అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నరుకుల్లా శ్రీను, అమరవరపు కృష్ణారావు, షేక్ చంద్ పాషా, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, మట్టా శివ ఉన్నారు.

# గీతా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు...

సత్తుపల్లి జూలై 10 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలో ఏం చేసి ఉన్నా జై శ్రీమన్నారాయ ణగీతా మందిరం లో గురువారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా స్వామి వారి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు మన గురువుఅయిన పరమహంస పరివ్రాజకులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పాదుకులకు పంచామృత అభిషేకము అష్టోత్తర శతనామావళి అర్చక స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చక స్వామి వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరు రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు తిరునగరి వెంకట నర్సయ్య , గుడివాడ చక్రధర్, కొనకళ్ళ శంకరం,దాసరి రాఘవయ్య,శారద, పుష్పావతి, సత్యవతి,విజయ, స్వరాజ్యం, ఝాన్సీ, వెంకటమ్మ,రత్నకుమారి తదితర భక్తులు పాల్గొన్నారు.




# కల్లూరు మండలంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కల్లూరు, జూలై 10, ప్రభాతవార్త:



కల్లూరు మండల వ్యాప్తంగా గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్లూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరంలో ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు, చందనాభిషేకం, పుష్పాభిషేకాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ భమిడిపాటి రవి కృష్ణ శర్మచే 9 దీపాలను వెలిగించి విశేష పూజలు, వాటి విశిష్ఠతై మాట్లాడారు. భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిర కమిటి వారి ఆధ్వరనంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మాజీ జట్పిటిసి లక్కినేని రఘులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పిటిసి సభ్యులకు లక్కినేని రఘు, కల్లూరు పురపాలక ఇంఛార్జి కమీషనర్ సంపత్ కుమార్, పుర మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, పిఆర్డిఈ రవీంద్రబాబు, ఎస్సై హరిత తదితరులు ప్రత్యేక పూజాల్లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు కొప్పారపు బలరాం, గుగులోతు బాలాజి, గుండ్ల పుల్లారావు, గార్లపాటి శ్రీనివాసరావు, హరి, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగు లాభదాయకం

పెనుబల్లి, జూలై 10, ప్రభాతవార్త :



ఉద్యాన పంటల సాగు లాభదాయకం అని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి. మధుసూదన్ అన్నారు. గురువారం పెనుబల్లి మండలం లోని ఆయన గంగదేవిపాడు, అగ్రహారం గ్రామాల్లో పర్యటించారు. గంగదేవిపాడు లో సాగుచేస్తున్న కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ తోటలు చూసి సంప్రదాయ పంటలు కాకుండా వైవిధ్యమున్న పంటలు సాగుచేస్తూ లాభాలు గడుస్తున్న రైతులను అభినందించారు.తర్వాత కూరగాయల సాగులో చేపట్టవలసిన చర్యలను, ప్రభుత్వం అందించే రాయితీ లను వివరించారు. రైతులు సంఘటికంగా ఉండి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నీ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. అనంతరం అగ్రహారం లో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో పాల్గొని రైతులందరు లాభదాయకమైన ఆయిల్ పంట సాగు చేపట్టాలని మొక్కల పెంపకం కి , డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి నగేష్,ఆయిల్ ఫెడ్ డిఎమ్ శంకర్, ఫీల్డ్ ఆఫీసర్ నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## 13న జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎన్టీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు**

నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:

అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన నేలకొండపల్లి లోని స్థానిక సిపియం పార్టీ కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్) నందు జరుగనున్న 31వ నెల నెల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ యలమద్ది వినుష ఎంబిబిఎస్, ఎండి, డిఎం న్యూరాలజీ (న్యూరో ఫిజీషియన్) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా



మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని, ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు. ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు ఈ క్రింద సెల్ ఫోన్ నెంబర్ లు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక బాధ్యత

**- నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:



మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక బాధ్యత అని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి, కొత్త కొత్తూరు గ్రామాల నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కొత్తూరు, నేలకొండపల్లి గ్రామాలలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలోని ఉపాధ్యాయులను, అధ్యాపకులను మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ విద్యబోధన చేస్తున్న గురువులను విద్యార్థులు గౌరవించాలని ఆయన చెప్పారు. విద్యార్థులు గురువులతో ఎలా ప్రవర్తించాలో, తల్లిదండ్రుల తర్వాత గురువులే మంచి మార్గంలో నడిపించే మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారని ఆయన చెప్పారు. సమాజం మారాలి అంటే యువత ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్రం ప్రభుత్వంఅములు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ శ్రేణులు ప్రతి గ్రామం తీసుకు వెళ్ళాలి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బీజెపి ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణ నాగేశ్వరావు, నేలకొండపల్లి పట్టణ బిజెపి కన్వీనర్ ఎలిగేటి గిరి, యువ మోర్చా నాయకులు గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా మందిరం నందు గురుపూజోత్సవం వేడుకలు

నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త :





నేలకొండపల్లి లోని షిరిడీ సాయిబాబా మందిరం నందు గురువారం గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబాకు భక్తులు పూజలు చేశారు. అనంతరం, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, శిరిడి సాయిబాబా ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## యూటీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి..

**- ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు**

కూసుమంచి, జూలై 10 (ప్రభాతవార్త) :





పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే ప్రధాన కాలువ యూటీ గత సంవత్సరం వరదలకు తెగిపోగా... నూతనంగా నిర్మిస్తున్న యూటీ (అండర్ టన్నెల్) పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని నీటిపారుదల శాఖ జిల్లా అధికారి మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పాలేరు వద్ద నిర్మిస్తున్న యూటీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో రైతులకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తోద్దని మంత్రి సూచించిన నేపథ్యంలో పనులు ఇప్పటికే శరవేగంగా జరుగుతున్నాయని, మిగిలిన పనులు కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ఇంకో వారంలో నీటి సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూసుమంచి మాజీ ఎంపీపీ యడెల్లి ముత్తయ్య కాలువ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు నీరందించాలని ఎస్ఈని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలించక, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, అన్నింటినీ అధిగమించి ప్రస్తుతం నీటిని సరఫరా చేసే స్థితికి చేరుకున్నామని అన్నారు. ఇప్పటికే చిన్నకాలువ నుంచి రైతులకు ఇబ్బంది లేకుండా నారుమళ్లకోసం నీటిని విడుదల చేశామన్నారు. రైతులు ఆ నీటితో నారు పెంచుకుంటే ఈ లోగా ప్రధాన కాలువ అందుబాటులోకి వస్తుందని, ఇబ్బంది లేకుండా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గుత్తేదారుతో పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, రైతులంతా ఎదురు చూస్తున్నారని, సకాలంలో నీరందించి రైతుల మన్ననలు పొందాలని సూచించారు. ఆయన వెంట డీఈలు, జేఈలు, గుత్తేదారు, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిపియం సీనియర్ నాయకులు పెద్దిరాజు వీరయ్య మృతి

**- సిపియం నేతలు నివాళి**

నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:



మండ్రాజుపల్లి గ్రామంకు చెందిన సిపియం పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిరాజు వీరయ్య (93) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే సిపియం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మృతుడు పెద్దిరాజు వీరయ్య భౌతికకాయంను సందర్శించి ఎర్ర జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు పెద్దిరాజు వీరయ్యకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు పెద్దిరాజు వీరయ్య భౌతికకాయంను మండల సిపియం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్లు ఆలగడప అంజయ్య, తోట వెంకట్రావు, సిపియం నాయకులు దండా రాధాకృష్ణ, పెద్దిరాజు నరసయ్య, తోట జనార్దన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు మత్స్య పరిశోధనా స్థానంలో జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలు

కూసుమంచి, జూలై 10 (ప్రభాతవార్త) :





జాతీయ మత్స్య రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్, పాలేరులో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశోధన స్థానం అధిపతి, ప్రముఖ శాస్త్రవేత్త డా.ఎం. శ్యాంప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ అరుణ్ కొందూరి హాజరై, మత్స్య రైతులతో మత్స్య రైతుల దినోత్సవ ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా డా. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ మత్స్య రైతుల దినోత్సవం ఎందుకు ప్రతి ఏడాది జూలై 10న జరుపుకుంటున్నామన్న చారిత్రక నేపథ్యాన్ని వివరించడంతో పాటు, ఈ దినోత్సవం ద్వారా మత్స్య రైతుల సేవలకు గల గుర్తింపు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన సుమారు 20మంది ఉత్సాహభరిత మత్స్య రైతులు పాల్గొన్నారు.

# జై తెలంగాణ అనని సీఎం మనకు అవసరమా..?



**ఇచ్చిన హామీలను ఎగ్గొట్టడంలో మేటి**

**స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**

**జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత**

**కొత్తగూడెం, జులై 10 ప్రభాతావార్త :**

జై తెలంగాణ అనని సీఎం రేవంత్ రెడ్డి అని, అవినీతి చక్రవర్తి అసమర్ధ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా? అని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగిన జాగృతి సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత సీఐటీయూ జిల్లా కాయకుడు డి. వీరన్నకు, మరికొంతమంది వివిధ సంఘాల నాయకులకు జాగృతి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో మహిళలకు, దివ్యాంగులకు, యువతకు, విద్యార్ధులకు, వృద్ధులకు ఒకరేమిటీ అందరికీ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువే ఇస్తామని, అబద్దపు, మోసపు మాటలు మాట్లాడి హామీలు, గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయకుండా దేవుళ్ళ మీద ఒట్టు వేస్తూ సీఎం రేవంత్రెడ్డి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మహిళలకు నెలకు 2500, దివ్యాంగులకు రూ.8000, పెన్షన్ రూ.4000 ఇస్తానని, కళ్యాణలక్ష్మీ ్ర, షాదీముబారక్ పథకం ద్వారా తులం బంగారం కూడా ఇస్తానని హామీలు ఇచ్చి ఒక్కటీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యావత్తు తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన మోసగాడు రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, లేకుంటే ప్రజలే ఈ ప్రభుత్వ భరతం పడతారని హెచ్చరించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కులు గాలికి వదిలేశారని, ఆనాడు కేసీఆర్ డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి సంస్థను కాపాడుకుంటే నేడు సమస్యలు నట్లుగా వ్యవహరిస్తూ, బొగ్గు గనులను ప్రైవేట్పరం చేయాలని చూస్తున్నారని, ప్రైవేట్పరం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఐటీసీ కర్మాగారం వల్ల కాలుశ్యం పెరిగి ప్రజలు ఇబ్బందులుపడు తున్నారని, ముగ్గురు మంత్రులు ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్లో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని ఈ అంశంపై ప్రధాని మోడీ, ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబుకు లేఖలు రాస్తున్నామని, ఆ ప్రాంత ప్రజల సమస్యలు అర్ధం చేసుకొని తిరిగి భద్రాచలంలో విలీనం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం



**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక**

**మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి**

**బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం**

**సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్**

**కొత్తగూడెం, జూలై 10 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిరక్ష ్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షి ంచారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్ధం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షి ంచారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని, నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిరక్ష ్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు, వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి**

ఖమ్మం, జూలై 10, ప్రభాతవార్త



జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..!! ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలి!!నసంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కోఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు. ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ!! సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు.!!పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ ్ర, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం తప్పదు

**-ఆర్జేసి కృష్ణ**

ఖమ్మం జూలై 10, ప్రభాత వార్త: మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.సంఘం 27వ డివిజన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శ్రీనివాస నగర్ లో జరిగింది.ఈ సమావేశానికి కృష్ణ ముఖ్యఅతిధి గా హాజరై మాట్లాడారు.జనాభాలో సింహ భాగం ఉన్న మున్నూరు కాపు లకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.లేని యెడల తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మరో సీనియర్ నాయకులు కొత్త సీతారాములు మాట్లాడుతూ మున్నూరు కాపు లకు సముచిత స్థానం కల్పించిన వారికే తమ




మద్దతు ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం,మలిశెట్టి వెంకటేశ్వర్లు,కనకం జనార్ధన్,యర్రా అప్పారావు,తోట వీరభద్రం , మాటేటి రవి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూగల శ్రీనివాస్, వాకా నవీన్, కోశాధికారి బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం

**యాదవులు ఐక్యతగా ముందుకు సాగాలి**

**యాదవ కులస్తుల నూతన కమిటీ ఎన్నిక**

కారేపల్లి,జూలై 10 ప్రభాతవార్త యాదవ కులస్తులందరూ ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే తమ ప్రధాన కర్తవ్యమని యాదవ కుల పెద్ద కేతిమాల శ్రీను అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలో యాదవ్ కులానికి చెందిన సభ్యులు సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కులానికి చెందిన నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష ఉపాధ్యక్షులు పాలిక కొమరయ్య,పాలిక ముత్తయ్య,ప్రధాన కార్యదర్శి జంగ వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులు మేకల మల్లయ్య,ఎర్నాగి ఎల్లయ్య,గౌరవాధ్యక్షులు రాబోతులలాయ,కోశాధికారి పాలిక సతీష్,సహాయ కార్యదర్శులు మేకల నరేష్,ఎర్నాగి సతీష్,జిట్ల బోయిన కుమార్,రాబోతు రమేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కులాన్ని అభివృద్ధి చెందించుటకు నిష్పక్షపాతంగా పనిచేస్తామన్నారు.ఈ కమిటీ ఎన్నికలో తమను ఎన్నుకున్న ప్రతి ఒక్కరి పట్ల బాధ్యతాయుతంగా పనిచేస్తూ,కులాన్ని సంఘటితపరుస్తూ ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటామన్నారు.యాదవుల సంక్షేమం కోసం నిరంతరం కట్టుబడి ఉండి యాదవుల సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు.



## బిక్యాతండాలో అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

కారేపల్లి, జూలై10ప్రభాతవార్త



గురు పౌర్ణమి సందర్భంగా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బిక్యా తండా గ్రామంలో కొలువై ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయ పూజారులు సురేష్ శర్మ ఈశ్వర శాస్త్రి శ్రీనివాస్ శర్మ ల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక హారతి, ధూపాలు సమర్పించారు. సింగరేణి గ్రామానికి చెందిన గణిత నారాయణ లక్ష్మీ ప్రసన్న దంపతులు సాయిబాబా విగ్రహ అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా గురు పౌర్ణమి పురస్కరించుకొని పూజలు నిర్వహించారు వందలాది మంది భక్తులు సాయిబాబాను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో గణితి నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులందరి సహకారంతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తలారి చంద్ర ప్రకాష్, జడల వెంకటేశ్వర్లు, బిచ్చ నాయక్ అజ్మీర వీరన్న , అజ్మీర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కు పీడీపీఎస్ విధానం విరమించుకోవాలి

**సీసీఐ ద్వారా నే కొనుగోలు చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం**


కారేపల్లి: జూలై 10 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి మద్దతు ధర కు తెలంగాణ రాష్ట్రం లో పత్తిని కొనుగోలు చేస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని ఆ బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం. సింగరేణి మండలం లో పాట్టిమీద గుంపు, బాజుమల్లాయిగూడెం లలో పత్తి పంట పరిశీలన చేశారు. రైతుల నుంచి కౌలు రేట్లు, వివిధ రకాల పంటల సాగు పరిస్థితి, మిర్చి సాగు విస్తీర్ణం పై రైతుల నుంచి వివరాలు స్వీకరించారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధర కు పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) ను రాష్ట్రం లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో అత్యధికంగా పత్తి పండించే ఆదిలాబాద్ జిల్లాలో ఈ వ్యవసాయ సీజన్ లో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు. దీంతో పత్తి రైతులకు తీవ్రంగా నష్టం వాటిలే అవకాశం ఉందని అన్నారు.ఎంఎస్ పి విధానం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి పంటలు కొనుగోలు చేస్తుందన్నారు. పీడీపీఎస్ విధానం వల్ల రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత మార్కెట్ ధర కన్నా ఎం.ఎస్.పి ఎంత తక్కువ ఉంటే ఆ మొత్తాన్ని నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారు అంటే ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనదు కానీ మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేస్తుందని నూతన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,బాదావత్ శ్రీనివాసరావు,మన్నెం బ్రహ్మయ్య, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ మహిళా రైతులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి నేతను కలసిన మండల నేతలు

కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఇన్చార్జిగా నియమించబడి ఖమ్మం జిల్లాకు వచ్చిన సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులు మాజీ శాసనసభ్యులు చల్ల వంశీచంద్ రెడ్డి గురువారం సింగరేణి మండల కాంగ్రెస్ నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. ఇన్చార్జిని కలిసిన వారిలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తోపాటు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజులసింగరేణి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేరు మజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా భీముడు, జగన్నాథం తదితరులు ఉన్నారు.

## ఉద్యాన పంటల సాగు .... బహు బాగు

**ఉద్యాన అధికారి ఆకుల వేణు**

కామేపల్లి,జూలై 10 ప్రభాత వార్త:



ఉద్యాన పంటల సాగు రైతులకు లాభదాయకమని ఉద్యాన అధికారి ఆకుల వేణు అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేదిక లో గురువారం ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని ఆయన రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు.సంప్రదాయ పంట లు కాకుండా వైవిధ్యమున్న పంటలు కూరగాయలు,పండ్లు ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులను అభినందించారు. తర్వాత మల్బరీ సాగు,కూర గాయల సాగులో చేపట్టవల సిన చర్యలను, ప్రభుత్వం అందించే రాయితీ లను వివరించారు.రైతులందరు లాభదాయకమైన ఆయిల్ పంట సాగు చేపట్టాలని, మొక్కల పెంపకం కి డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి,రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఉపాధ్యాయులకు పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి

**టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్**

కామేపల్లి,జూలై 10 ప్రభాత వార్త:



ప్రభుత్వం ఉపాధ్యాయు లకు పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో గురువారం కామేపల్లి మండ ల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లు జర్పుల దేవసింగ్,బోడ దసరు సమక్షంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ ఏజెన్సీ ప్రాంతంలో నివసి స్తున్న గిరిజనులు,గిరిజన నిరు ద్యోగులకు స్థానికత ఆధారంగా ఉద్యోగ నియమకాలు,జీవో ఎం ఎస్ 3 ద్వారా చేపట్టాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఉ ద్యోగ,ఉపాధ్యాయులకు పిఆర్సి ని అమలు చేయాలని, రాష్ట్రంలో నూతన పెన్షన్ విధా నంలో పనిచేస్తున్న ఉద్యోగస్తు లకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు.ఉద్యోగులకు ఐదు పెండింగ్ డి ఏ లను ప్రకటించా లని,ఉపాధ్యాయులకు బదిలీ తో కూడిన పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, భాషా పండితుల పోస్టు అప్గ్రేడ్ చేసి వారికి పదోన్న తులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ పాపాలాల్, రాష్ట్ర కార్యదర్శి శ్యామలాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం, జిల్లా నాయకులు రాము, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కామేపల్లి, జూలై 10 ప్రభాత వార్త: కామేపల్లి మండలం పండితాపురం సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.డీ ఎన్ సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ దిరిశాల నరేష్ చౌదరిస్వాతి దంపతు లు అందించిన ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

